సూర్య
నేటి దినపత్రిక
17వ వసంతంలోకి
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
సోమవారం | 24 జూన్ 2024 | పేజీలు 9

## సూర్యచంద్ర ప్రభలపై ప్రసన్న వెంకన్న సిద్ధిలాసం



8లో

## చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా సుమిత్రకుమార్



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ నియమితుల య్యారు. ఈ మేరకు శనివారం రాత్రి రాష్ట్రవ్యాప్తంగా పలువురు పలువురు ఐఏఎస్ అధికారు లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసిన విషయం తెలిసిందే, ఈ బదిలీలలో భాగంగా చిత్తూరు జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ ను కాకినాడ జిల్లా కలెక్టర్‌గా రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. ఇదివరకు పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్‌గా పని చేసిన సుమిత్ కుమార్‌ను చిత్తూరు జిల్లా కలెక్టర్‌గా నియమించారు. తొందరలో నూతన కలెక్టర్ బాధ్యతలు తీసుకునే అవకాశం ఉంది.

# వైకాపా కేంద్ర కార్యాలయం కూల్చడం చట్ట విరుద్ధం

రాజకీయాల్లో ఓటమి గెలుపులు సర్వ సాధారణం

సూపర్ సిక్స్ పథకాలపై అధ్యయనం చేయండి

కక్ష సాధింపులు పక్కన పెట్టి అభివృద్ధిపై దృష్టి పెట్టండి

వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి పియన్.నాగరాజు



**వి.కోట, మేజర్‌న్యూస్:**
తాడేపల్లిలో వై.యస్.ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయాన్ని ఆదివారం ఉదయం 4గంటల సమయంలో కూల్చడం తీవ్ర అభ్యంతరం. రాష్ట్ర మంత్రి వర్గ ఆమోదంతో చేపట్టిన నిర్మాణాన్ని కూల్చి వేయడం దురదృష్టకరమని, అన్ని అనుమతులతో చేపట్టిన నిర్మాణాన్ని కోర్టు స్టే ఇస్తే కూడా కక్ష సాధింపు చర్యలో భాగంగా కూల్చివేయడం వైకాపా రాష్ట్ర కార్యదర్శిగా నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ప్రజలు మీకు మాండేట్ ఇచ్చింది ప్రజల జీవన విధానాలలో మార్పు తీసుకొస్తారని, ప్రజలకు మీరు ఆమోగ్యమైన పరిపాలన అందిస్తారని కానీ ఇలాంటి కక్ష సాధింపు చర్యలకు కాదని ఒకసారి కూటమి ప్రభుత్వం గుర్తించాలి. ఒకవేళ అనుమతులు తీసుకోకుండా నిర్మాణం చేపట్టి ఉంటే దాన్ని నోటిస్ సర్వ్ చేసి, జరిమానాతో రెగ్యులరైజ్ చేసే వెసులుబాట ఉంటే కూడా ఉదయం 4గంటలకు హిటాచీలతో కూల్చివేయడం వెనుక మతలబేమిటో కూటమి ప్రభుత్వం గుర్తించాలి. కాబట్టి ఇలాంటి చౌకబారు పనులను ఇకపై ఆపి, ఏదైతే సూపర్ సిక్స్ హామీలు ఇచ్చారో, దాని అమలు చేసే విధంగా నూతన ప్రభుత్వం కృషి చేయాలని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు.

# జూపార్క్ సమీపంలో తరలుతున్న ఎర్రబంగారం

నేలకొరుగుతున్న ఎర్రచందనం చెట్లు

ఫిర్యాదు చేసిన పట్టించుకోని ఫారెస్ట్, టీటీడీ అధికార యంత్రాంగం

ఇకనైనా నిద్ర మత్తు నుండి అధికార యంత్రాంగం మేల్కొని ఎర్రచందనం చెట్లు భవిష్యత్ తరాలకు తీపి గుర్తులుగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్న శ్రీవారి భక్తులు, స్థానిక ప్రజలు



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:**
ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల శ్రీవారి పాదాల చెంత అలిపిరి సమీపంలోని జూపార్క్ సమీపంలో ఎర్ర బంగారం రాత్రికి రాత్రి ట్రాక్టర్ల ద్వారా తరలిపోతుంది. కొన్ని సందర్భాల్లో పగలకుండా ట్రాక్టర్ల ద్వారా ఎర్ర మట్టిని తీసుకు వెళుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. అలిపిరి మార్గం నుంచి జూ పార్క్ వరకు మార్గమధ్యంలో క్యాన్సర్ ఆసుపత్రి వద్ద 15-20 ఏళ్ల మధ్యలో కాలానికి చెందిన ఎర్రచందనం చెట్లు లక్షలాది ఉన్నాయి. అయితే ఆ ఎర్రచందనం చెట్టు మొదల్లో ఎర్రమట్టి ఉంది. ఇదే అదునుగా భావించి ఎర్రమట్టి దొంగలు రాత్రి పగలు అని తేడా లేకుండా డాక్టర్ల ద్వారా ఇష్టానుసారంగా ఎర్రమట్టిని ట్రాక్టర్ల ద్వారా ఎర్రచందనం చెట్ల మొదల వద్ద ఉన్న ఎర్రమట్టిని తవ్వేస్తున్నారు. దీంతో ఎర్రచందనం చెట్లు నేల కి ఒరుగుతున్నాయి. ఎర్రమంచితో సహా ఎర్రచందనం చెట్లు కూడా ఆ ట్రాక్టర్లలో వేసుకొని ఎత్తుకొని వెళ్ళిపోతున్నారు ఎర్ర మట్టి దొంగలు. ఇలా నిత్యం జరుగుతున్న సంఘటనలపై టీటీడీ, ఫారెస్ట్ అధికారులకు కాలి నడకన శ్రీవారి దర్శనార్థం తిరుమలకి వెళ్లే శ్రీవారు భక్తులు, స్థానిక ప్రజలు పలు పర్యాయాలు టీటీడీ ఫారెస్ట్ అధికారులకు ఎర్రమట్టి దొంగలపై ఫిర్యాదులు చేస్తున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు. ఎర్రచందనం చెట్లు వయసు 30 నుంచి 40సంవత్సరాలు ఉంటే ఎర్రచందనం విలువ పెరగడమే కాకుండా భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన వాతావరణంలో అందించడంతోపాటు ఎర్రచందనం గొప్పతనాన్ని గురించి తెలియజేయవచ్చు. అయితే ఇలా జరుగుతున్న నేపథ్యంలో ఒకపక్క ఎర్రమట్టి మరోపక్క ఎర్రచందనం చెట్లు నెలకి వరగడంతో పాటు ఎర్రబట్టి ఎర్రచందనం చెట్లు తరలిపోతుంటే శ్రీవారి భక్తులు, స్థానిక ప్రజలు కన్నీరు పెడుతున్నారు. ఇకనైనా టీటీడీ ఫారెస్ట్ సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఎర్రమట్టి దొంగలను పట్టుకుని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఆ దిశగా అధికార యంత్రాంగం కొత్త ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆశిద్దాం.

## మూడవసారి ఆర్ఎల్‌వి ప్రయోగ పరీక్షలు విజయవంతం



వివరాలు 2లో

# అధికారుల వైఫల్యం... వెంకన్న భక్తులకు శాపం



టెంపుల్ సిటీలో.. హెూటల్ కష్టాలు...

శుచి, శుభ్రత పాటించని నిర్వాహకులు

లీలా మహల్ పీఎస్-4 హెూటల్ ఆహారంలో జర్రి ప్రత్యక్షం...

అప్పటికప్పుడు మాత్రమే హడావిడి చేసిన అధికారులు...

ఆధ్యాత్మిక నగరంలో కొరవడిన నిరంతర ఆహార భద్రత నిఘా

హెూటళ్లపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలి..

బీజేపీ నాయకులు నవీన్ కుమార్ రెడ్డి డిమాండ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** అనునిత్యం లక్షలాది మంది భక్తులు తిరుపతికి వస్తువెళ్తుంటారు. దీంతో తిరుమల నగరంలో హెూటళ్లు నిరంతరం కస్టమర్లతో కళకళలాడుతూ ఉంటాయి. తిరుపతిలో అధికారికంగా 300హెూటల్లో ఉంటే అనధికారికంగా ఉన్న సంఖ్య చెప్పలేం. ఆదాయమే పరమా వధిగా భావించే అనేక హెూటల్లో శుచి, శుభ్రతకు తిలోదకా లు ఇవ్వడంతో టెంపుల్ సిటీలో వెంకన్న భక్తులకు హెూటల్ కష్టాలు తప్పడం లేదు. నిరంతర నిఘా ద్వారా భక్తులకు స్థానిక ప్రజలకు నాణ్యమైన ఆహారం అందే విధంగా చర్యలు తీసుకోవాల్సిన ఫుడ్‌సేఫ్టీ అధికారులు కనుచూపు మేరలో కానరారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు అప్పటికప్పుడు మాత్రమే హడావిడి చేయడం మినహా పటిష్టమైన చర్యలు తీసుకున్న దాఖలాలు తిరుపతి చరిత్రలో కానరావు. **లీలా మహల్ పీఎస్-4 హెూటల్లో జెర్రీ ప్రత్యక్షం..** తిరుపతి లీలామహల్ వద్దనున్న పిఎస్-4 హెూటల్లో

మిగతా 2లో

## వైభవంగా రథోత్సవం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు పట్టణంలోని ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి అమ్మవార్లకు విశేషాలంకరణ ఏర్పాటు చేసి హెూమం నిర్వహించారు. మంగళ వాయిద్యాలతో భక్తులు గోవింద నామ స్మరణతో పట్టణ పురవీధుల్లో రథోత్సవం ఘనంగా సాగింది. భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.



## మూడవసారి ఆర్ఎల్వి ప్రయోగ పరీక్షలు విజయవంతం

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ జరుపుతున్న పరిశోధనా పరీక్షల్లో మరో అడుగు ముందుకు వేసింది. రీయూజబుల్ లాంచ్ వెహికల్ పరిశోధనా పరీక్షల్లో మరో సారి విజయం సాధించింది. ఇప్పటికే రెండుసార్లు ఆర్ఎల్వి ప్రయోగ పరిశోధనల్లో విజయం సాధించిన ఇస్రో ఆదివారం ఉదయం కర్ణాటకలోని చిత్రదుర్గలో ఉన్న ఏరోనాటికల్ టెస్ట్ రేంజ్‌లో ఆర్ఎల్వి-3 చివరి పరిశోధనా ప్రయోగాన్ని విజయవంతముగా ప్రయోగించడం జరిగింది.

ఆర్మీకి సంబం ధించి పుష్పక్ హెలికాప్టర్ ద్వారా రీయూజ బుల్ లాంచ్ వెహికల్‌ను 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు తీసుకు వెళ్లి విడిచి పెట్టడం జరిగింది. ఆకాశంలో ఆర్ఎల్విని విడిచి పెట్టిన తరువాత అది గంటకు 360 కిలో మీటర్ల వేగంతో తిరిగి సురక్షితంగా భూమి మీదకు సురక్షితంగా ల్యాండ్ కావడం జరిగింది. ఇస్రో ఇకపై ఆర్ఎల్వి ద్వారా ప్రయోగాలు చేసి తిరిగి రాకెట్ వెనక్కు రప్పించి మళ్ళి ఆ రాకెట్లను తిరిగి ప్రయోగించడమే ఇస్రో లక్ష్యం. దీని వల్ల ప్రయోగం ఖర్చులు తగ్గిపోతాయి. ఈ ఆర్ఎల్వి పరిశోధనా ప్రయోగాలలో ఇదే చివరి ప్రయోగంగా ఇస్రో ప్రకటించింది.



# అధికారుల వైఫల్యం.. వెంకన్న భక్తులకు శాపం

(మొదటిపేజీ తరువాయి)

ఓ భక్తుడు ఆర్డర్ ఇచ్చిన ఆహారంలో జెర్రీ ప్రత్యక్షమైంది. దీంతో ఆ భక్తుడు అక్కడ ఉన్న సిబ్బందిని పిలిచి ఇదేమిటని ప్రశ్నించాడు. విషయం బయటికి పోకుండా ఉండేందుకు నా హెూటల్ యాజమాన్యం సిబ్బంది కస్టమర్ అయిన భక్తుడి పై దాడికి యత్నించారు. వెంటనే ఆ భక్తుడు సోషల్ మీడియా ద్వారా ఆహారంలో పడ్డ జెర్రీ ఫోటోలను వీడియోలను పోస్ట్ చేయడంతో వైరల్ అయింది. నిద్ర మత్తులో ఉన్న ఆరోగ్య శాఖ అధికారులు ఒకసారిగా మేలుకొని హెూటల్లో తనిఖీ చేసి శాంపుల్స్ సేకరించి సీజ్ చేశారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు మినహా ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదని స్థానిక ప్రజలు భక్తులు ఆరోపిస్తున్నారు.

**ఆహార భద్రత అధికారుల వైఫల్యం.. వెంకన్న భక్తులకు శాపం..**

ప్రతిరోజు లక్షల సంఖ్యలో భక్తులు ఆధ్యాత్మిక నగరం తిరుపతికి వస్తుంటారు. అలా వచ్చే భక్తులకు శుచి శుభ్రతతో కూడిన ఆహారాన్ని అందించే బాధ్యత ఆహార భద్రత అధికారులపై ఉంది. తిరుపతి జాయింట్ కలెక్టర్ ఆధీనంలో పనిచేస్తున్న ఇద్దరు ఫుడ్ సేఫ్టీ అధికారులు బాధ్యత రాహిత్యంతో వ్యవహరిస్తుండడం వల్ల హెూటల్ యాజమాన్యాల దుశ్చర్యలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. హెూటల్స్‌లో వాడుతున్న వస్తువుల నాణ్యతపై భక్తులు స్థానిక ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. రీసైక్లింగ్ చేసిన నూనెతో వంటకాలు, ఫ్రిజ్లో రెండు మూడు రోజులు పాటు నిల్వ ఉంచిన ఆహారాన్ని పెట్టడంతో పాటు నాసీరకం పదార్థాలతో ప్రజల ఆరోగ్యాలతో ఆటలాడుకుంటున్న ఆహార భద్రత అధికారులు ఏ గుడ్డి గుర్రానికి పళ్ళు తోముతున్నారని ప్రజలు బాహటంగానే విమర్శిస్తున్నారు. తిరుపతి నగరంలో అనునిత్యం హెూటల్స్‌పై తనిఖీలు ఉండేలా జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని తనిఖీలు నిర్వహించకుండా హెూటల్




యాజమాన్యాలతో లాలూచీ పడే ఆహార భద్రత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆధ్యాత్మిక నగర ప్రజలు వెంకన్న భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

### నాణ్యత పాటించని హెూటల్స్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలి.. బీజేపీ నేత నవీన్ రెడ్డి



తిరుపతికి వచ్చే భక్తులు ప్రజలకు శుచి, శుభ్రతతో కూడిన ఆహారాన్ని అందించాలి. భక్తులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే హెూటల్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఫుడ్ సేఫ్టీ అధికారులు నిరంతర నిఘా ఉంచాలి. తిరుపతి నగర ప్రతిష్ట దెబ్బ తీసే విధంగా ఏ అధికారి వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బిజెపి నేత నవీన్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు.

## మీకోసం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక : కమిషనర్



**తిరుపతి మున్సిపాలిటీ, మేజర్‌న్యూస్:** ఈనెల 24న సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో "మీకోసం-ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉ.10 గం.ల నుండి మ.1 గం.వరకు నిర్వహించనున్నట్లు, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, ఇకపై ప్రతి సోమవారం సదరు మీకోసం- ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించబడుతుందని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు.

## అనస్థీషియా అసోసియేషన్ కమిటీ ఎంపిక

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అనస్థీషియా నూతన కమిటీని ఎంపిక చేశారు. ఆదివారం ఓ ప్రైవేటు హెూటల్లో నిర్వహించిన అసోసియేషన్ సమావేశంలో ఈ నూతన కమిటీని ఎన్నిక చేశారు. ఐఎస్ఏ 2024-27 రాష్ట్ర సెక్రటరీగా మదర్ హాస్పిటల్ చైర్మన్ డా.మదన్, రాష్ట్ర కోశాధికారిగా అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎస్వీ వైద్య కళాశాల డా.శ్రీనివాస్ సూరినేని, ఎంపికయ్యారు. డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సెప్టెంబర్ నెలలో ఎస్ వి వైద్య కళాశాలలో రాష్ట్రస్థాయి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ అనస్థీషియా (ఐఎస్ఎ) సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సుమారు 500 మంది వైద్యులు హాజరవుతారని తెలిపారు. ఈ మేరకు సదస్సు బ్రోచర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐ ఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు డా.తారక ప్రసాద్,సెక్రటరీ డా అచ్యుత్ రామయ్య, ట్రెజరర్ శ్రీనివాస్ , ప్రెసిడెంట్ ఎలెక్ట్ డా. శ్రీనివాసరావు సూరి శెట్టి, ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్ డా రాధ , సెక్రటరీ డా ప్రదీప్ ఐ ఎస్ ఏ జాతీయ పూర్వ అధ్యక్షులు డా కామేశ్వర రావు, డా భీమేష్, డా కిరణ్,డా మోహన్ భాస్కర్,డా వేణు గోపాల్,డా ప్రశాంతి పాల్గొన్నారు.



## ఉచిత కంటి శిబిరానికి విశేష స్పందన

**జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి**

**పలమనేరు, మేజర్‌న్యూస్:** పలమనేరు పట్టణంలోని లయన్స్ సేవా కేంద్రంలో ఆదివారం జరిగిన ఉచిత కంటి శిబిరానికి మంచి స్పందన లభించింది. పలమనేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్తూరు మాజీ ఎంపీ ఎన్.రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సేవే పరమావధిగా లయన్స్ క్లబ్ పనిచేస్తుండడం సంతోషించదగ్గ విషయం అన్నారు. పేదలకు సేవ చేయడంలో కలిగే ఆత్మ సంతృప్తి ఆ అనుభూతి చెప్పలేనిదన్నారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథంతో ముందుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. పలమనేరులో బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేయించాలని లయన్స్ సభ్యులు కోరగా తన వంతు సహకారం అందిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు పలమనేరు పట్టణ మరియు గంగవరం మండల టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



# అధికారంతో తొలి అడుగు..

**చంద్రగిరి అభివృద్ధికి మలి దశ మలుపు...**

**మీరు నాపై చూపిన ఆదరణ, అభిమానాలకు కృతజ్ఞుడిని...**

**ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటాను... ఎమ్మెల్యే పులివర్తి నాని**



**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేసి అధికారంతో తొలి అడుగు వేసిన పులివర్తి నానికి రేణిగుంట విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న కూటమి శ్రేణులు భారీగా తరలివచ్చారు. అడుగడుగునా గజ మాలలతో సత్కరించి మంగళహారతులు పట్టారు. జై నాని, జైజై నాని అంటూ చేసిన నినాదాలు నింగి, నేలను అంటాయి. యువకులు బాణాసంచా మోతతో హెూరెత్తించారు. గతంలో కనీవినీ ఎరుగని రీతిలో పులివర్తి నానికి ఘన స్వాగతం లభించింది. చంద్రగిరి నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి 1994లో ఒక్కసారి మాత్రమే తెలుగుదేశం పార్టీ విజయం సాధించింది. అటువంటిది 30 సంవత్సరాల తర్వాత మొదటి సారిగా ప్రజలు పెద్ద ఎత్తున కూటమికి ఓట్ల వర్షం కురిపించి చరిత్ర గుర్తుండిపోయేలా తీర్పునిచ్చారు. 43,842 మెజార్టీతో కూటమి అభ్యర్థిగా పులివర్తి నాని ఘన విజయం సాధించారు. చంద్రగిరి చరిత్రలో ఇదే అత్యధిక మెజార్టీ కావడం విశేషం. 2018లో చంద్రగరికి వచ్చిన పులివర్తి నాని టీడీపీని అధికారంలోకి తీసుకురావడానికి ఎంతో కృషి చేశారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు ఒకసారి, దొంగ ఓట్లు ఏరివేతకు మరోసారి ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. కుటుంబంతో సహా రొడ్డుపుకి వచ్చి ప్రజలకు అండగా నిలిచారు. పలు సమస్యలపై పోరాడారు. ప్రతీసారి ఆయన దీక్షను అడ్డుకున్నారు. విసుగు చెందిన ఆయన పెట్రోల్ పైన పోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. అయినా వైసీపీ ప్రభుత్వం స్పందించలేదు. గత ఆరేళ్లలో ప్రతిపక్ష నాయకుడిగా కార్యకర్తలు, నాయకులకు స్థానికంగా అందుబాటులో ఉంటూ వారికి భరోసా ఇచ్చారు.ప్రతిపక్ష నాయకుడిగా అధికారి పార్టీ అవినీతి ఎప్పటికప్పుడు ఎండగడుతూ నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేశారు. పార్టీ టిక్కెట్ ప్రకటించక ముందే " మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని"," బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ" వంటి కార్యక్రమాలతో పాదయాత్ర చేశారు. పార్టీ అధిష్ఠానం ప్రవేశ పెట్టిన ప్రతి కార్యక్రమాన్ని సక్రమంగా నిర్వర్తించి ప్రజలతో మమేకమయ్యారు. వైకాపా నాయకులు తెదేపా కార్యకర్తలు, నాయకులపై అక్రమ కేసులు బనాయించి ఇబ్బందులకు గురి చేసిన సమయంలో పులివర్తి నాని వారికి అండగా నిలిచారు. కూటమి అభ్యర్థిగా టికెట్ ప్రకటించగానే ఓట్లు చీలకుండా జనసేన,బిజెపి నాయకులు, కార్యకర్తలను కూడగట్టి వారికి అండగా నిలుస్తానని భరోసా కల్పించి కలిసికట్టుగా పని చేశారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఓటమి భయంతో పట్టపగలు స్ట్రాంగ్ రూమ్ దగ్గరే పులివర్తి నానిని హత్య చేయడానికి ప్రయత్నించారు. తృటిలో ప్రాణాపాయం నుంచి పులివర్తి నాని తప్పించుకున్నారు. ఆధారాలతో ఫిర్యాదు చేసిన అసలు నేరస్తులను వదిలేసి అమాయకులను అరెస్ట్ చేశారు. ఫలితాలు వచ్చాయి. భారీ మెజారిటీతో చంద్రగిరి కోటపై ఎట్టకేలకు పసుపు జెండా ఎగుంవేశారు పులివర్తి నాని. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరింది. ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణస్వీకారం చేశారు. అసెంబ్లీలో పులివర్తి నాని కూడా ప్రమాణస్వీకారం చేశారు. ఆదివారం సాయంత్రం తిరిగి రేణిగుంట విమానాశ్రయంకు చేరుకున్నారు. ఆయన రాకతో చంద్రగిరి అభివృద్ధి మలి దశ మలుపు తిరుగనుంది. పులివర్తి నానికి భారీ గజమాలలతో కూటమి నాయకులు, కార్యకర్తలు ఆహ్వానం పలికారు. భారీ ర్యాలీగా బయలుదేరి రఘునాథ్ రిసార్ట్స్‌లోని ఇంటి వద్దకు ఆయన చేరుకున్నారు. కనీవినీ ఎరుగని రీతిలో భారీ మెజారిటీతో గెలిపించారు. ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని పులివర్తి నాని తెలిపారు.



## శ్రీకాళహస్తీశ్వరుడి సేవలో ఎమ్మెల్యే చిన్న రాజప్ప



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేకంగా దర్శనం చేయించారు.

## భర్తపై భార్య హత్యాయత్నం



### భర్తపై కాగిన వంట నూనెను పోసి చంపాలని చూసిన భార్య

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట మండలం అబాక పంచాయతీలోని అమ్మలపాడు గ్రామంలో కారిమేటి ఉదయ్ కుమార్ పై అతని భార్య కారిమేటి మస్తానమ్మ సలసల కాగుతున్న వంట నూనెను ఉదయకుమార్‌పై పోసి చంపాలని ప్రయత్నించింది. అప్రమత్తమైన స్థానికులు ఉదయకుమార్ ను సూళ్లూరుపేటలో ఉన్న సామాజిక ఆరోగ్య కేంద్రం కు తీసుకెళ్లి చికిత్స చేయించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఐటీ సర్వీస్ కోసం వేమన వర్సిటీతో ఒప్పందం




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఐటీ సర్వీసును యూనివర్సిటీలో అమల కోసం యోగివేమన యూనివర్సిటీతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ మేరకు ఆదివారం మహిళ వర్సిటీలో ఇరు యూని వర్సిటీల రిజిస్ట్రార్లు ఆచార్య ఎన్.రజిని, ఆచార్య వై.పి వెంకటసుబ్బయ్యలు మహిళ వర్సిటీ వైస్ చాన్సలర్ డి.భారతి సమక్షంలో అవగాహన ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఈ అవగా హన ఒప్పందం ద్వారా యోగివేమన యూనివర్సిటీ నుంచి ఐటీ సర్వీసెస్ సహకారం పొందనున్నట్లు, ఉపకులపతి ఆచార్య డి భారతి తెలిపారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ మఖర్జీ 71 వర్ధంతి

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు శ్యాం ప్రసాద్ మఖర్జీ 71 వర్ధంతి కార్యక్రమం మండలం స్థాయిలో భారతీయ జనతా పార్టీ నగిరి నియోజవర్గం పుత్తూరు మండలంలో పార్టీ కార్యాలయం నందు మండల నాయకులు ఆధ్వర్యంలో ఆదివారం శ్యాం ప్రసాద్ వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మండలం రూరల్ అధ్యక్షుడు మురళి, పుత్తూరు మండలంలో మండలం ప్రధాన కార్యదర్శి మునస్వామి, పుత్తూరు మండలం ఉపాధ్యక్షుడు మధు, బీజేవైఎం అధ్యక్షుడు ప్రకాష్, యువ మోర్చా నాయకులు సుధాకర్ , మోహన్, సీనియర్ నాయకుడు శేఖర్, నాయకులు పాల్గొన్నారు.



## సమాజపు సాంఘీక సేవలు ప్రసంశనీయం

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** సరస్వతి సేవా సమాజం చేస్తున్న అన్నీ సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం అని తిరుపతి విద్యాశాఖ అధికారి శేఖర్ అన్నా రు. 20వ సర్వసభ్య కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి సంఘానికి మూల స్తంభం గా వున్న ప్రసాద్నిఅభినందించారు. మరో అతిథి ఉప విద్యాశఖాధికారి ప్రభాకర్ రాజు వారు మాట్లాడుతూ ఈ సరస్వతి సమాజం విద్యార్థులకు బోధనా సామగ్రితో పాటు 10వ తరగతిలో ప్రథమ, ద్వితీయ శ్రేణుల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి నగదు బహుమతి, మెమెంటోలు యిచ్చి ప్రోత్సహించడం, పేద అనాధ విద్యార్థిని ఇంటర్మీడియట్ చదివించడానికి దత్తత తీసుకోవడం లాంటి ఎన్నో కార్యక్రమాలు చేస్తున్న సంఘంసభ్యులుఅభినందనీయులన్నారు. తరువాత సమాజం చేస్తున్న సేవా కార్యక్రమాలను సంఘం సభ్యులు రవిశంకర్, బాలసుబ్రమణ్యం వివరించారు. ఈ సమావేశానికి రామకృష్ణమ రాజు అధ్యక్షత వహించగా మండల విద్యాశాఖాధికారులు తిరుమల రాజు, బాలసుబ్రమణ్యం ప్రత్యేక అతిథిలుగా హాజరైయారు. ఈ సమావేశానికి యుగంధర్ రాజు, కుమారవేలు, పురుషోత్తం, వినోద్ బాబు,అమరనాథ్, రామమోహన్, మురళీ, సుబ్రమణ్యం, శ్రీనివాసరాజు, సుబ్రమణ్యం ఆచారి, పురుషోత్తం శెట్టి, రాధా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి శిభిరానికి విశేష స్పందన

**గంగవరం, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని లయన్స్ సేవా కేంద్రంలో ఆదివారం జరిగిన ఉచిత కంటి శిబిరానికి మంచి స్పందన లభించింది. పలమనేరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్తూరు మాజీ ఎంపీ రామకృష్ణారెడ్డి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సేవే పరమావధిగా లయన్స్ క్లబ్ పనిచేస్తుండడం సంతోషించదగ్గ విషయం అన్నారు. పేదలకు సేవ చేయడంలో కలిగే ఆత్మ సంతృప్తి ఆ అనుభూతి చెప్పలేనిదన్నారు. ఈ కార్యక్ర మంలో లయన్స్ క్లబ్ సభ్యులతో పాటు పలమనేరు పట్టణ మరియు గంగవరం మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఘనంగా ముగిసిన సప్తగిరి సంగీత సప్తాహం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారుల సహకారంతో మనోవికాస్ నిర్వాహకుడు కళానృష్టత అధ్యాత్మికు చింతన కలిగిన మృదంగ విద్యాంసుడు పున్నమరాజు మురళీ కృష్ణ ఆధ్వర్యంలో యశోధనగర్లోని విజ్ఞాన కేంద్రం ఆడిటోరియంలో గత వారం రోజుల పాటు నిర్విరామంగా చేపట్టిన సప్తగిరి సంగీత సప్తాహం ఆదివారంతో ఘనంగా ముగిసింది. అంతర్జాతీయ స్థాయిలో చేపట్టిన ఈ సప్తగిరి సంగీత సప్తాహం కార్యక్రమం ఏడు రాత్రులు, ఏడు పగళ్లు 168 గంటల పాటు నిర్విరామయంగా సాగింది. ఇందులో రాష్ట్రాలకు చెందిన శాస్త్రీయ సంగీత, సంప్రదాయ నామసంకీర్తనలు, హరికథా గానం, పురందరదాసాది వాగ్గేయకారుల కీర్తనల గానం, భద్రాచల రామదాస, అపురూప వాగ్గేయకాచరుల కీర్తనలు, కృతుల గానం, అన్నమాచార్య సంకీర్తనల విభావరి, అన్నమాచార్య భక్తి భావ స్వర తరంగాగతరంగాలు వంటి రోజుకొక విభాగం చొప్పున సాగిన ఈ సప్తగిరి సంగీత సప్తాహం కార్యక్రమానికి సుమారు 600 మంది కళాకారులు పాల్గొని తమ దైన శైలిలో అద్భుత రీతిలో ప్రదర్శనలు అందించి ఆహుతులను ఆకట్టుకున్నారు. వారం రోజుల పాటు నిర్విగ్నంగా భక్తి సంగీత కచేరీలతో జనావళిని మైమరిపింప జేసిన నిర్వాహకుడు మురళీకృష్ణను పలువురు కొనియాడారు. ఈనెల 19వ తేదీ ఉదయం 9 గంటలకు ఆరంభమైన సప్తగిరి సంగీత సప్తాహం ఆదివారం ఉదయం 9 గంటలకు హనుమాన్ పూజ, మంగళహారతితో పరిసమాప్తమైంది. కళాకారులను నిర్వాహకుడు మురళీకృష్ణ. వేమన విజ్ఞాన కేంద్రం ప్రతినిధి మల్లారపు నాగార్జున శాలువలు జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందించారు. వారం రోజుల సప్తగిరి సంగీత సప్తాహ విజయవంతానికి సహకరించిన కళాకారులకు, వాయిద్య కారులకు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులకు పున్న మరాజు మురళీ కృష్ణ ఘనంగా సత్కరించి అభినందించారు.



## ఘనంగా ముగిసిన ఫాల్గుణ పౌర్ణమి ఉత్సవాలు

### శివాలయం చుట్టూ సామూహిక ప్రదక్షణలు నిర్వహించిన భక్తులు

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:**

రామచంద్రాపురం మండలం, అనుప్పల్లి పంచాయతీ రేకల చేను గ్రామ సమీపాన వెలసిన శ్రీ జన్మస్థల శివాలయం నందు రాత్రి ఫాల్గుణ పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పౌర్ణమి ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుండి దాదాపు 600 మంది భక్తులు హాజరయ్యారు ముఖ్యంగా తిరుపతి నుండి 40 మంది భక్తులు వారి కుటుంబాలతో సహా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రముఖ ఆధ్యాత్మికవేత్తలు స్వామీజీలు పాల్గొని, ఘనంగా నిర్వహించిన పౌర్ణమి ఉత్సవాల తీరును చూసి తన సంతోషాన్ని వ్యక్తపరిచారు. శ్రీ ప్రతాప్ స్వామీజీ, ఏకవీరా సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకులు , ప్రసంగం, శ్వేత చంద్ర మౌళి ,ప్రవచనం, ప్రముఖ పతంజలి యోగ గురువు ప్రభాకర్ శెట్టి , యోగ ధ్యానం యొక్క విశిష్టత గురించి ఉపన్యాసం, సమరసత సేవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక హారతి గోకులాపురం, ఉప్పిలి వంక, అనుపల్లి, బ్రాహ్మణపల్లి భక్తులచే నిర్వహించిన భజనలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమాలకు విచ్చేసిన భక్తులందరికీ నిర్వాహకులు భోజన వసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పరమశివునికి ప్రత్యేక అభిషేకాలు పూజలు, శివాలయం చుట్టూ సామూహిక ప్రదక్షిణలు నేతి గిన్నెలో చంద్ర దర్శనం, చంద్రునికి సామూహిక హారతి పౌర్ణమి హోమం నిర్వహించారు. పౌర్ణమి ఉత్సవాలలో పాల్గొన్న ప్రముఖులందరికీ శ్రీ జన్మస్థల క్షేత్ర అభివృద్ధి కమిటీ సభ్యులు సత్కరించి భక్తులకు ధన్యవాదాలు తెలిపారు.



## అలరించిన అయోధ్యరామునికి నాట్యకళా నీరాజనం

### నాట్య కళాకారులకు ఘన సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

మహతి కళాక్షేత్రంలో ఆదివారం కళాకారులు శాస్త్రీయ, జానపద నృత్యాభినయంతో అద్వితీయంగా అయోధ్యరామునికి నాట్య కళా నీరాజనం పలికారు. ప్రైడ్ ఇండియ కల్చరల్ సిటిజెన్స్ వెల్ఫేర్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో అయోధ్యరామునికి నాట్య నీరాజనం పేరుతో రెండు రోజుల పాటు నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి నృత్యోత్సవం ఆదివారం రాత్రితో ఘనంగా ముగిసింది. చివరి రోజైన ఆదివారం ఉదయం 9 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు నృత్యోత్సవంలో వివిధ రాష్టాలకు చెందిన కళాకారులు నాట్య గురువులు పాల్గొని శాస్త్రీయ, జానపద నృత్యాల ప్రదర్శనతో హోరెత్తించి శ్రోతులను ఆకట్టుకున్నారు.. సుమారు 75 కళా బృంద కళాకారులు భరతనాట్యం, కూచిపూడి, ఆంధ్రనాట్యం, కథక్ శాస్త్రీయ నృత్యరూపకాలతో పాటు పల్లె జన పదులైన జానపద నృత్యాలను ప్రదర్శించి అలరింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్, ఆరణి శివకుమార్ పాల్గొని అత్యుత్తమ ప్రతిభ చాటిన నాట్యగురువులు, కళాకారులకు ప్రైడ్ ఇండియ కల్చరల్స్ సీఈవో కోలా వెంకటేశ్వరరావు అయోధ్యరామ అవార్డ్ ఆఫ్ ఎక్సెలెన్స్ అవార్డులు, ఇండియన్ ప్రైడ్ సెలబ్రేటీ వంటి ప్రతిష్టాత్మక పురస్కారాలతో ఘనంగా సత్కరించి అభినందించారు. అనంతరం నాట్య గురువుల ను శిష్య బృందంచే గురు పూజోత్సవం చేపట్టి గురుతర బాధ్యత చాటారు. రెండు రోజుల పాటు అంతర్జాతీయ స్థాయిలో అయోధ్యరామునికి నాట్య నీరాజనం పేరుతో నిర్వహించిన నృత్యోత్సవంలో భాగస్వాములై విజయవంతం చేసిన నాట్య గురువులకు, కళాబృందాలకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతులు తెలియజేశారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని విభిన్న సాంస్కృతిక కార్యక్రమాలతో భారతీయ సంప్రదాయ కళా వికాసానికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, ప్రముఖ నాట్యాచార్యుడు వేదాంత రాధేశ్యామ్, నాట్య గురువు దేవేంద్రపళ్లె, పశుమర్తి శేషుబాబు, ఎంజీ. బాలాజి, ప్రసాద్, కృష్ణయ్య, కోలా సంగీత రావు, ప్రైడ్ ఇండియ కల్చరల్స్ సభ్యులు, కళాకారులు పాల్గొన్నారు.










## ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్ల అరెస్ట్

**- 4 ఎర్రచందనం దుంగలు, కారు, మోటారు సైకిల్ స్వాధీనం**

**తిరుపతి క్రైమ్, మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా సానిపాయ పరిధిలో ఎర్రచందనం అక్రమ రవాణా చేస్తున్న ముగ్గురు స్మగ్లర్లు ను అరెస్టు చేసి, వారి నుంచి నాలుగు ఎర్రచందనం దుంగలతో పాటు కారు, మోటారు సైకిల్ ను టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ ఎస్పీ పి. శ్రీనివాస్ ఆదేశాల మేరకు డీఎస్పీ చెంచుబాబు ఆధ్వర్యంలో ఆర్ఐ సురేష్ కుమార్ రెడ్డికి చెందిన ఆర్ఎస్ఐ సురేష్ బాబు టీమ్ శనివారం రాత్రి నుంచి అన్నమయ్య జిల్లా సానిపాయ పరిధిలో కూంబింగ్ చేపట్టారు. ముదుంపాడు అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు కారులో ఎర్రచందనం దుంగలను లోడ్ చేస్తూ కనిపించారు. దీంతో వారిని చుట్టుముట్టే ప్రయత్నం చేయగా పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే వారిలో ముగ్గురిని పట్టుకో గలిగారు. వారిని తమిళనాడు తిరుపత్తూరు జిల్లా కు చెందిన విజయకుమార్ (37), మోహనవేల్ (25), శక్తివేల్ (27)లుగా గుర్తించారు. వారిని అరెస్టు చేసి, ఆదివారం తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు. పారిపోయిన వారి కోసం గాలిస్తున్నారు. టాస్క్ ఫోర్స్ సీఐ శ్రీనివాసులు దర్యాప్తు చేస్తున్నారు.

## ఎమ్మెల్యే ఆరణికి ఆర్యవైశ్యుల సత్కారం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్ న్యూస్:** సంఘం ఆధ్వర్యంలో కరకంబాడి రోడ్డులోని ఓ ప్రైవేటు సమావేశ మందిరంలో ఆదివారం ఎమ్మెలే అరణి శ్రీనివాసులు దంపతులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యకుడు. ఉండుకుర్తి నరసింహులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఆర్యవైశ్యుల ఓటు శాతాన్ని పెంచాలనే ఉద్దేశంతో సంఘు సభ్యులచే ఇంటింట ప్రచారం నిర్వహించామని తెలిపారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతికి చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే తిరుమల శ్రీవారి దర్శనం ప్రతి నెల రెండవ మంగళవారం స్థానికులకు కల్పించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే ఆరణి మాట్లాడుతూ ఆర్యవైశ్యులకు అన్ని విధాలు అండగా ఉంటామని తెలిపారు. వారికి నామినేటెడ్ పదవులతో పాటు ప్రత్యక్ష ఎన్నికల్లో సీట్లు కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఓటింగ్లో చురుగ్గా పాల్గొన్న ఆర్యవైశ్య కుటుంబాలను లక్కీడిప్ ద్వారా ఎంపి చేసిన 20 మందికి బహుమతులు ప్రధానం చేశారు. ఓట్లపై అవగాహన కల్పించిన సంఘ సభ్యులను సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి హేమచంద్రకుమార్, రాష్ట్ర ఆర్యవైశ్య యువజన విభాగం అధ్యక్షుడు వికాష్, చిత్తూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ద్వారక, జనసేన నాయకులు పూసా మాధవ రావు, వంశీ, నవీన్, ఆర్యవైశ్య సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## భక్త జనసంద్రంగా బోయకొండ

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ నుదర్శించుకోవడానికి ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో ఉదయం 6 గంటలకు బారులు తీరారు వర్షం సైతం లెక్కచేయకుండా అమ్మవారిని దర్శించుకోవడానికి మొక్కులు తీర్చుకోవడానికి ముడుపులతో క్యూలైన్లను మహిళలు అధిక సంఖ్యలో వచ్చారు ఆదివారం సెలవు రోజు కావడం అయినందువల్ల స్కూల్ విద్యార్థులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న ప్రధాన అర్చకులు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు భక్తులకు ఏ ఇబ్బంది కలగకుండా ఆలయ ఈవో చంద్రమౌళి త్రాగునీరు తీర్థప్రసాదాలు అందరికీ అందేలా



సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. పెదబోగము చిన్న బోగము సమర్పించే ప్రదేశాన్ని కార్యనిర్వాహణ అధికారి చంద్రమౌళి సందర్శించారు. అర్చకులు గంగిరెడ్డి కృష్ణప్ప సుధాకర్ రాము రాజన్న ప్రసాద్ చిన్న గంగిరెడ్డి ఆలయ సిబ్బంది రామనాథం, వీరకుమార్, కృష్ణారెడ్డి సుధాకర్ రెడ్డి సురేందర్ రెడ్డి సూరి, తాతయ్య పాల్గొన్నారు.

## టి.పుత్తూరు కోదండ రామాలయ రథోత్సవంలో పూతలపట్టు ఎమ్మెల్యే

**ఐరాల, మేజర్‌న్యూస్:** పూతలపట్టు నియోజకవర్గం, తవణంపల్లె మండలం, టి.పుత్తూరు గ్రామంలో శ్రీ కోదండ రామాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజు రథోత్సవంలో అత్యంత వైభవోపేతంగా సాగుతున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవంకు ఉభయదారులుగా వ్యవహరించిన కృష్ణమూర్తి నాయుడు ఆహ్వానం మేరకు ఆదివారం చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే.బాబు,



పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళిమోహన్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త సిద్దేశ్వరరెడ్డి, స్థానిక సర్పంచ్ రవిచంద్రరెడ్డి, ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని రథంకు పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో శ్రీ సీతారామ లక్ష్మణులకు నిర్వహించిన ప్రత్యేక పూజాది కార్యక్రమంలో ఆయన పాల్గొని స్వామి, అమ్మవార్ల ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే మురళిమోహన్ కు వేద ఆశీర్వాదం అందించగా,ధర్మకర్త సిద్దేశ్వరరెడ్డి, ఉభయదారులు కృష్ణమూర్తి శేష వస్త్రంతో సత్కరించి, స్వామి, అమ్మవార్ల తీర్ధ ప్రసాదాలు అందించారు. ఈ రథోత్సవంలో భాగంగా ఆలయ ప్రాంగణంలో కేరళ వాయిద్యం, చండీవాయిద్యం, కీలుగుర్రాలు, కొయ్యకాళ్ళ నృత్యం, పులివేషం, నయాండీ మేళం, చెక్క భజనాలు, కోలాటాలు, డ్రమ్స్, మొదలైన వేడుకలతో రథోత్సవంకు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు ఎమ్మెల్యే మురళిమోహన్, నియోజకవర్గ, మండల ముఖ్య నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## జనశక్తి ట్రేడ్ యూనియన్ ఆవిర్భావం

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వివిధ విభాగాల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు వారి సమస్యల పరిష్కారానికి కొత్తగా జనశక్తి ట్రేడ్ యూనియన్ అనే పేరుతో ఏర్పాటు చేయడానికి ఈరోజు తిరుపతిలో గాయత్రి రెసిడెన్స్ లో సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా తిరుపతి ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినుత కోటా మాట్లాడుతూ గత 5 సం. ఈ జనశక్తి ట్రేడ్ యూనియన్ వారు జనసేన పార్టీ గెలుపుకు, కూటమి గెలుపుకు కృషి చెయ్యడాన్ని అభినందించారు. కొత్త ట్రేడ్ యూనియన్ ఏర్పాటు చేయడాన్ని అభినందించారు. ట్రేడ్ యూనియన్ ద్వారా కాంట్రాక్టు, టెంపరరీ ఉద్యోగస్తుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని



జనసేన కార్యక్రమంలో కోటా వినుత చంద్రబాబు

కోరారు. వారి యూనియన్ ఏర్పాటుకి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం ట్రేడ్ యూనియన్ గౌరవ అధ్యక్షులు, జనసేన పార్టీ కావలి ఇంఛార్జి అలహరి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.

## పూతలపట్టు ఎమ్మెల్యేని కలిసిన ఏపీయూడబ్ల్యూజే నాయకులు

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ మురళీమోహన్ ను ఆదివారం ఉదయం చిత్తూరు ఆర్ అండ్ బి అతిథి గృహంలో ఏపీయూడబ్ల్యూజే నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. జూలై 7వ తేదీ జరిగే ఏపీయూడబ్ల్యూజే చిత్తూరు జిల్లా మహాసభకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరడం జరిగింది. మాతృ సంస్థ ఏపీయూడబ్ల్యూజే సమావేశానికి తప్పనిసరిగా హాజరవుతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి అక్కులప్ప, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ ప్రసాద్, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యులు మన్నెం చంద్ర శేఖర్ నాయుడు, మురళి కృష్ణ, చిత్తూరు జిల్లా కన్వీనర్, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు లోక నాథన్, కో కన్వీనర్ లు మహేష్, సోమశేఖర్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి అశోక్, ట్రెజర్ పవన్, ఉపాధ్యక్షుడు మహేష్, జాయింట్ సెక్రటరీ అభి, సీనియర్ జర్నలిస్ట్ మూర్తి, రమేష్, ఉమా శంకర్ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



## ఓజిలి నుంచి తిరుమలకు టీడీపీ నేతల విజయోత్సవయాత్ర

**- శ్రేణులకు ఘనస్వాగతం పలికి పంపిన నెలవల, మధురెడ్డి**

**ఓజిలి, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ జనసేన బిజెపి కూటమి ఘనవిజయం సాధించిందని, సూళూరుపేటలో నెలవల విజయశ్రీ ఘనవిజయం సాధించిందని, రాష్ట్రానికి మరోసారి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యారని తాము అనుకున్న కల, ఆకాంక్ష నెరవేరిందని ఓజిలి టీడీపీ నేతలు కంకణాల ప్రసాద్ నాయుడు తిరుపతి పార్లమెంటు బీసీ సెల్ కార్యవర్గ సభ్యులు పాడి వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి ఆదివారం తిరుమలకు పాదయాత్ర చేపట్టారు. తిరుమలకు విజయోత్సవ యాత్రలో భాగంగా వీరికి మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, మండల టీడీపీ నాయకులు గున్నం ట్రస్ట్ అధినేత మధురెడ్డి, మండల కన్వీనర్ విజయ కుమార్ నాయుడు ఘన స్వాగతం పలికి తిరుమలకి సాగనంపారు. ముందుగా ఓజిలిలోని నాగార్పమ్మ, పోలేరమ్మ, వేణుగోపాల స్వామి, పోలేరమ్మ, సాయిబాబా, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు కావడం సంతోషదాయకమన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని, సూళూరుపేటలో నెలవల విజయశ్రీ గెలుపొందాలని కోరిన కోరిక ఆకాంక్ష నేరవేరడంతో తిరుమలకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏడుకొండల వాడికి తమ మొక్కులు చెల్లించేందుకు వెళ్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా రాష్ట్రంలో టిడిపి జనసేన బిజెపి కూటమికి ఘన విజయాన్ని అందించిన రాష్ట్ర ప్రజలకు, సూళూరుపేటలో నెలవల విజయశ్రీకి ఘన విజయాన్ని అందించిన సూళూరుపేట నియోజకవర్గ ప్రజలకు అభినందనలు తెలియజేశారు. అనంతరం తిరుమల పాదయాత్రకు బయలు దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం రాజు, రవీంద్ర రెడ్డి, ఖలీల్, రఫీ, కాటూరి వెంకటేశ్వర్లు, అట్ల మల్లికార్జున్, ముమ్మడి సుధాకర్, కోటీ, హేమంత్, ఖాదర్ వలీ, మధురెడ్డి, సూరి రెడ్డి, మణి, పాడి వెంకటస్వామి, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# నగరంలో పకడ్బందీగా "డయేరియా నియంత్రణ కార్యక్రమాలు

**– అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేసిన కమిషనర్ డా. జె అరుణ**



**చిత్తూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:** స్టాప్ డయేరియా క్యాంపెయిన్ –2024 కార్యక్రమంలో భాగంగా నగర పాలక సంస్థ పరిధిలో డయేరియా నియంత్రణ కార్యక్రమాలను నిర్వహించడానికి నగర కమిషనర్ డా.జె అరుణ ప్రత్యేక చర్యలు చేపట్టారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నగరపాలక సంస్థ పరిధిలో డయేరియా నియంత్రణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడానికి వీలుగా సహాయ కమిషనర్, ఆర్వో, ఎంఈ, సీడీపీవో, ఎంహెచ్వో, ఎంఈవో, సీఎంఎం అధికారులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటుచేసి వారు చేపట్టాల్సిన కార్యక్రమాలపై మార్గనిర్దేశం చేశారు. టాస్క్ ఫోర్స్ కమిటీలోని అధికారులు వారికి అప్పగించిన కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పక్కాగా నిర్వహించడంతోపాటు, కమిటీ సభ్యులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎంఈ నీటి సరఫరా పర్యవేక్షణ, నీటి నాణ్యత కోసం ఆర్సీ హెచ్, ఈకోలై పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించడం, లీకేజీల నివారించడం. సీడీపీవో అంగన్వాడీల పర్యవేక్షణ, మూడేళ్ల లోపు పిల్లలకు పౌష్టికాహారం అందేలా చూడడం, గర్భిణులు, బాలింతలకు అంగన్వాడీ వర్కర్లతో సమన్వయం చేసుకొని అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. ఎంహెచ్వో నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ, డ్రైనేజీల్లో పూడిక తీయడం, ఫాగింగ్, స్ప్రింగ్, దోమలు, కీటకాల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధుల నియంత్రణ కోసం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించడం. ఎంఈవో : పాఠశాలలో విద్యార్థులకు చేతులు కడిగే కార్యక్రమాలు నిర్వహించడం, భోజనాలకు ముందు చేతులు కడిగేలా అవగాహన కల్పించడం, పాఠశాలల్లో డయేరియా నియంత్రణ, ఓఆర్ఎస్, జింక్ వినియోగంపై వకృత్వ, పెయింటింగ్ పోటీలు నిర్వహించడం. సీఎంఎం: స్వయం సహాయక సంఘాల గ్రూపులతో సమన్వయం చేసుకొని వార్డు సచివాలయాలు, రాత్రి వసతి కేంద్రాలు, హెూటల్స్ ఇతర ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం. సహాయ కమిషనర్ అండ్ ఆర్వో డయేరియా నియంత్రణ కార్యక్రమాలను అన్ని వార్డుల్లో పకడ్బందీగా నిర్వహించడం, కార్యక్రమాలను రోజువారిగా పర్యవేక్షించాలని తెలిపారు.

## హెూంమంత్రి అనితకు మదన్ అభినందనలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనితకు ఆరణి మదన్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం తిరుమలలో హెూంమంత్రిని ఆరణి మదన్ మర్యాదపూర్వకంగా కలిసి శ్రీవారి ప్రతిమను, స్వామివారి తీర్థ ప్రసాదలను అందజేసి అభినందనలు తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వంలో తిరుమల పవిత్రతను పూర్తిగా దెబ్బతీశారని, ముఖ్యంగా ఆధ్యాత్మిక నగరమైన తిరుపతిని గంజాయి వనంగా మార్చి యువతను పెడతారే పెట్టించారని తెలియజేశారు. దీనిపై స్పందించిన హెూం మంత్రి అనిత అన్ని వివరాలతో తెలుసుకొని తిరుమల తిరుపతి ప్రదేశాలలో చెడు వచనాలకు బానిసలు అయిన యువతని కట్టడి చేసేందుకు పక్క ప్రణాళికలతో చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



# శ్రీవారి సేవలో ప్రముఖులు

**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీవారిని ఏపీ హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితుల వేదశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల ఏపీ హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ టీడీపీ గెలుపుతో శ్రీ వేంకటేశ్వరుడు రాష్ట్ర ప్రజలు ఊపిరి పీల్చుకొనేలా చేశారన్నారు. ఎన్డీఏ కూటమి ఆద్వర్యంలో ఏపీ అభివృద్ధి పథంలో నడవనుందని తెలిపారు. నా పై ఉంచిన ఈ పెద్ద బాధ్యతను నిర్లక్ష్యం వహించకుండా అత్యంత బాధ్యతగా నిర్వహిస్తామన్నారు. హెూంశాఖ అత్యంత వేగంగా పనిచేస్తుందని తెలిపిన ఆమె చీరాలలో దారుణంగా అత్యాచారం చేసిన ఘటనలో 36 గంటల్లోనే నిందితులను పట్టుకున్నామని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకొనే బాధ్యత మాపై ఉందని పేర్కొన్నారు. డ్రగ్స్., గంజాయి నిర్మూలకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఐదు ఏళ్ల పాటు భక్తులు సైతం తిరుమలలో ఇబ్బందులు పడ్డారని భక్తులకు అనుకూలంగా మంచి వసతులు ఏర్పాటు చేస్తామని తెలిపారు.

**శ్రీవారి సన్నిధిలో ఎమ్మెల్యే చినరాజప్ప:** కలియుగ ప్రత్యక్ష దైవం



శ్రీవేంకటేశ్వరుని పెద్దాపురం టీడీపీ ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నరాజప్ప దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం



శ్రీవారి సేవలో పాల్గొన్న ఏపీ హెూంశాఖ మంత్రి వంగలపూడి అనిత

అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. శ్రీవారి ఆలయ అభివృద్ధి., ప్రజాసంక్షేమం., రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు ప్రథమ లక్ష్యమన్నారు. అధికశాతం భక్తులు దర్శించుకొనేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని తెలిపారు. సామాన్యుడికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు. అలాగే శ్రీవేంకటేశ్వరుని చిలకలూరి పేట టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు దర్శించుకు న్నారు. ఆదివారం ఉదయం విఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకు న్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసా దాలు అందజేసి పట్టువస్త్రంతో సత్కరించారు. ఆలయం వెలుపల చిలకలూరి పేట టీడీపీ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు మీడియాతో మాట్లాడుతూ ఐదు కోట్ల ప్రజల ఆకాంక్ష మేరకు చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిందన్నారు. సంక్షేమం., అమరావతి పోలవరం పూర్తి కావాలని శ్రీవారిని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజా అభీష్టం మేరకు 12వ తేది నుంచి పాలన కొనసాగుతూ ఉందిని పేర్కొన్నారు. 93శాతం సీట్లను ప్రజలు కూటమికి ఇచ్చి జగన్ చేసిన అరాచకాలకు బుద్ధి చెప్పారన్నారు. ప్రభుత్వం ప్రజల ఆకాంక్ష నెరవేర్చక పోతే ప్రజలు ఇచ్చే తీర్పు ఇలానే ఉంటుందని 2024 ఎన్నికల్లో ప్రజా తీర్పు నిదర్శనమన్నారు. ఏ నాయకుడు., సర్వేలు ఊహించని ప్రజా నాడి ఈ తీర్పు ఇచ్చిందని స్పష్టం చేశారు.

# 117 జీవో రద్దు చేసి, విద్యావ్యవస్థను సరిదిద్దాలి

**తిరుపతి రెవెన్యూ మేజర్‌న్యూస్:** ప్రాథమిక విద్యా వ్యవస్థకు ప్రతిబంధకంగా మారిన 117 జీవోను రద్దుచేసి విద్యా వ్యవస్థను సరిదిద్దాలని యుటిఎఫ్ తిరుపతి జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఆదివారం తిరుపతి యూటీయఫ్ కార్యాలయంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా సహాధ్యక్షులు కేఎస్‌బి సూర్యప్రకాష్ అధ్యక్షతన జరిగింది. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ఎస్ నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో 117 జి ఓ వల్ల ప్రాథమిక విద్యా వ్యవస్థ చిన్నభిన్నమైందని, వెంటనే ఆ జీవోను రద్దు చేసి ప్రాథమిక విద్యా వ్యవస్థను గాడిలో పెట్టాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యాలరెడ్డి మాట్లాడుతూ 12వ పిఆర్‌సిని గత ప్రభు త్వం ప్రకటించినా అది పనిలోకి రాలేదని, వెంటనే 12వ పి.ఆర్.సి కమిషన్ను ఏర్పాటు చేసి, విధివిధానాలు ఖరారు చేసి, కొత్త పిఆర్సీని ప్రకటించాలని కోరారు. జిల్లా గౌరవ అధ్యక్షులు శేఖర్ మాట్లాడుతూ హైస్కూల్ ప్లస్లు ఏర్పాటు చేసిన చోట అవసర



మైన పోస్టులను మంజూరు చేసి అర్హత గల వారికి ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. జిల్లా కోశాధికారి రమేష్ నాయుడు మాట్లాడుతూ జిల్లాస్థాయిలో పెండింగ్‌లో ఉన్న జడ్పీ పిఎఫ్ స్లిప్పులను పారదర్శకంగా ఉండేట్లు ఆన్లైన్లో పెట్టాలని కోరారు. అలాగే అయరాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు దేవరాల నిర్మల మాట్లాడారు. సమావేశంలో జిల్లా కార్యదర్శులు దండు రామచంద్రయ్య, బండి మధుసూదన్ రెడ్డి, ప్రభాకర్, పద్మజ, సురేష్, మోహన్‌బాబు, వెంకటకృష్ణ, విజయకుమార్, సుధీర్, హరిబాబు, గీతమ్మ, శేఖర్, రాష్ట్ర కౌన్సిలర్లు విజయశ్రీ, సునీల, సదాశివరెడ్డి, వాసు దేవరావు, రామమూర్తి రాజు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాలికల చదువు దేశ భవితకు వెలుగు

బాలికల విద్య పట్ల సామాజిక వైఖరిని మార్చడానికి అవగాహన పెంపొందించడానికి క్రై- చైల్డ్ రైట్స్ అండ్ యు దేశ వ్యాప్తంగా ఏడు వారాలు పూరీ పఢాయి దేశ్‌కి భలాయి క్యాంపెయిన్ ప్రారంభించింది. బాలికల సంపూర్ణ విద్య ప్రాధాన్యతను చాటిచెప్పడం, లింగ అసమానతలను పరిష్కరించడంలో వివిధ వర్గాల వారిని భాగస్వామ్యం చేయడం ద్వారా బాలికలను సాధికారం చేయడం, తద్వారా దేశాభివృద్ధికి తోడ్పడేలా కృషి చేయడం ఈ క్యాంపెయిన్ లక్ష్యం. అమరావతి, జూన్ 24 దేశ వ్యాప్తంగా ఇప్పటికీ లక్షలాది మంది బాలికలు పాఠశాల విద్యకు దూరంగా ఉన్నారు. చాలా మంది బాలికల చదువు 10వ తరగతిలోపే ఆగిపోతోంది. ఇంటర్మీడియట్ లేదా 12వ తరగతి వరకు చేరుకోలేకపోతున్నారు.

ఈ నేపథ్యంలో భారతదేశపు ప్రముఖ బాలల హక్కుల స్వచ్ఛంద సంస్థ క్రై – చైల్డ్ రైట్స్ అండ్ యు ఏడు వారాల దేశవ్యాప్త అవగాహన, కార్యాచరణ క్యాంపెయిన్ 'పూరీ పఢాయి దేశ్ కీ భలాయి'ని ప్రారంభించింది. బాలికలు పూర్తిగా చదువుకోవాల్సిన ఆవస్యకత గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించడం, ఈ అంశంపై సమాజంలో ఉన్న వైఖరులను మార్చడంతో పాటు. ప్రతి బాలికను పాఠశాల లేదా కళాశాలలోకి తీసుకురావడానికి సమిష్టి కృషి చేయడం, తద్వారా వారు ఉన్నత మాధ్యమిక విద్యను పూర్తి చేసేలా చూడటం ఈ క్యాంపెయిన్ లక్ష్యం. ఆంధ్రప్రదేశ్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, కృష్ణ, అన్నామయ్య, తిరుపతి – నాలుగు జిల్లాల్లో సోమవారం ఈ క్యాంపెయిన్ ప్రారంభమైంది. అలాగే భారతదేశంలోని 20 రాష్ట్రాల్లో క్రై ప్రాజెక్టులు కొనసాగుతున్న జిల్లాల్లోనూ క్యాంపెయిన్ మొదలైంది. భారతదేశంలో చిన్నారులందరికీ 14 సంవత్సరాల వయస్సు వరకు సార్వత్రిక విద్యను అందించడానికి ఉద్దేశించిన ఉచిత నిర్బంధ విద్యా హక్కు చట్టం అమలులోకి వచ్చి ఈ ఏడాది ఏప్రిల్ నెలకు 15 ఏళ్లు అయింది. సమాన విద్య సుస్థిర అభివృద్ధి లక్ష్యాలకు 4 అనుగుణంగా 2030 నాటికి సార్వత్రిక, ఉచిత, నాణ్యమైన విద్యను బాలబాలికల18 సంవత్సరాల వయస్సు వరకు విస్తరించాలని జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఇప్పటికీ చాలా మంది పిల్లలు, ముఖ్యంగా బాలికలు మాధ్యమిక సెకండరీ ఉన్నత మాధ్యమిక హయ్యర్ సెకండరీ విద్యకు దూరంగా ఉన్నారు. యూనిఫైడ్ డిస్ట్రిక్ట్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ఫర్ ఎడ్యుకేషన్ 2021-22 నివేదిక గణాంకాల ప్రకారం భారతదేశంలోని ప్రతి ఐదుగురు బాలికలలో ముగ్గురు మాత్రమే ఉన్నత మాధ్యమిక స్థాయికి చేరుకున్నారు. ప్రతి ఒక్కరినీ భాగస్వామ్యం చేయాలి ఈ సమస్యలను అధిగమించడానికి, క్రై ఈ ఏడాది జూన్ 24న పూరీ పఢాయి దేశ్ కీ భలాయి' క్యాంపెయిన్ ప్రారంభించింది. భారత స్వాతంత్ర్య దినోత్సవం ఆగస్టు 15 వరకు ఈ క్యాంపెయిన్ కొనసాగుతుంది. విద్యలో లింగ అసమానతలను పరిష్కరించడానికి భాగస్వాములందరినీ కార్యోన్ముఖులను చేయడానికి ఈ క్యాంపెయిన్ ప్రయత్నిస్తుంది. ఈ క్యాంపెయిన్ ప్రాధాన్యతను క్రై సీఈఓ పూజా మార్వాహా వివరించారు. బాలికలకు ఉన్నత మాధ్యమిక హయ్యర్ సెకండరీ విద్య లభించేలా చూడడం వారి సాధికారతకు మాత్రమే కాదు, దేశాభివృద్ధికీ చాలా కీలకం. ప్రాథమిక విద్య తర్వాత కూడా బాలికల చదువు కొనసాగేలా మద్దతు ఇవ్వడానికి నిర్దిష్ట కార్యాచరణ, లక్షిత జోక్యాలు అవసరం. బాలికల విద్యకు తగినన్ని నిధులు కేటాయించడం, ఆర్థిక ప్రోత్సాహకాలు అదించడం, మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు. సమాజం పాలుపంచుకునేలా చేయాల్సి ఉంటుంది. బాల్య వివాహ నిరోధక చట్టాలను కూడా పటిష్టంగా అమలు చేయాలి. అయితే, బాలికల సంపూర్ణ విద్యకు సంబంధించి సామూహిక అవగాహన పెంపొందకుండా దాని ఆవశ్యకత సామాజికంగా ప్రతిధ్వనించకుండా ఇవేవీ సాధ్యం కావు. బాలికలు ఉన్నత పాఠశాల, ఇంటర్మీడియట్ చదువు పూర్తి చేయడం వల్ల సానుకూల ప్రభావాలను పూజ మార్వాహా నొక్కి చెప్పారు. బాలికలకు ఉన్నత మాధ్యమిక విద్యను అందించడం వల్ల వారికి బాల్యవివాహాలు జరగవు. ఆ తర్వాత పెళ్లయి, తల్లయినపుడు. ఆ తల్లీబిడ్డల ఆరోగ్యాలు మెరుగుగా ఉంటాయి. అంతేకాదు దీర్ఘకాలంలో అధిక ఆర్థిక రాబడులు లభిస్తాయి. ఇంకా బాలికలు అదనంగా చదువుకునే ప్రతి ఒక్క విద్యా సంవత్సరం. సంఘటిత రంగంలో బారి ఉత్పాదక భాగస్వామ్యాన్ని పెంచుతుంది. వారి ఉద్యోగ అవకాశాలను మెరుగుపరుస్తుంది. తద్వారా తరాలతరబడి కొనసాగుతున్న పేదరిక చక్రం విచ్ఛిన్నమవుతుంది. అధిగమించాల్సిన అడ్డంకులు చదువులో బాలికలు ముందుకుసాగడానికి ఆటంకం కలిగిస్తున్న అడ్డంకుల గురించి క్రై సౌత్ రీజనల్ డైరెక్టర్ జాన్ రాబర్ట్స్ వివరించారు. సామాజిక-ఆర్థిక సవాళ్లు, సాంస్కృతిక కట్టుబాట్లు, లింగ వివక్ష, బాల్య వివాహాలు, పాఠశాల సదుపాయాల కొరత, దూరం ప్రయాణించాల్సి రావడం, బాలికల భద్రత సమస్యలు. ఇవన్నీ బాలికలు చదువు పూర్తి చేయకుండా అవరోధాలు కల్పిస్తున్నాయి. ఈ అడ్డంకులు అధిక డ్రాప్ అవుట్ రేట్ పెరగడానికి దారితీస్తాయి. బాలికలు బాల కార్మికులుగా మారడానికి, వారి బాల్య వివాహాలకు, టీనేజ్ గర్భాలకు తోడ్పడతాయి. బాలికల దోపిడీకి, వారిపై అకృత్యాలకు, అక్రమ రవాణాకు కూడా ఎక్కువ అవకాశం కల్పిస్తాయి. క్రై ప్రారంభించిన పూరీ పఢాయి దేశ్ కీ భలాయి" క్యాంపెయిన్ లక్ష్యాలను జాన్ రాబర్ట్స్ వివరించారు. క్రై తన భాగస్వామి సంస్థలతో కలిసి మా కార్యాచరణ ప్రాంతాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, మాధ్యమిక, మాధ్యమికోన్నత విద్యలో బాలికల నమోదు పెంచడానికి, ఆయా తరగతుల్లో వారు కొనసాగేలా చూడటానికి కృషి చేస్తుంది. పిల్లలు, వారి తల్లిదండ్రులు, కుటుంబాలు, విద్యావేత్తలు, సమాజంలోని సభ్యులు, ప్రభావశీలురు, ప్రభుత్వ అధికారులు, వివిధ స్థాయిల్లోని విద్యార్థులు, మీడియా సంస్థలు, కార్పొరేట్ సంస్థలతో పాటు. ప్రజలందరినీ నిమగ్నం చేయడం ద్వారా బాలికల సంపూర్ణ విద్య ఆవస్యకతపై విస్తృతమైన అవగాహన కల్పించాలని మేం లక్ష్యంగా పెట్టుకున్నామని స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రతినిధులు తెలిపారు.

– శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్

## తిరుమల వాసులకు అండగా నిలిచి ఆదుకుంటాం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** తిరుమలలో నివాసం ఉంటున్న స్థానికులకు అండగా నిలిచి ఆదుకుంటామని ఆరణి మదన్ స్పష్టం చేశారు. ఆదివారం బాలానగర్, చంద్రబాబుతోట ప్రాంతాల్లో పర్యటించి అక్కడ ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం బాలానగర్లో జనసేన నాయకులు కార్యకర్తలతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు ఆరణి మదన్‌కు తమ సమస్యలను తెలియజేశారు. రేకులు స్థానంలో స్లాబ్ వేయాలని స్థానికులు కోరారు. అలాగే త్రాగునీటి సమస్యతో పాటు డ్రైనేజీ సమస్య చాలా ఇబ్బందికరంగా ఉందని మదన్ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే చంద్రబాబుతోట ప్రాంతంలో స్థానికులతో మదన్ పర్యటించారు. ఆ ప్రాంతంలోని సమస్యలను అడిగి తెలుసుకుని తిరుమల స్థానిక సమస్యలను త్వరలోనే అధికారులు దృష్టికి ఎమ్మెల్యే ద్వారా తీసుకెళ్లి పరిశీలించేందుకు చొరవ తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యక్రమాల ఉపాధ్యక్షుడు పగడాల మురళి, రమణ, శివ, సుధాకర్, మంజు, దినేష్, తనూజ్ , కుమార్, పాండు, స్థానికులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ ధనంజయులుకు పరామర్శ

**– మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు**



తొట్టంబేడు, మేజర్ న్యూస్: మండలంలోని పెద్ద కనుపర్తి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ధనంజయులకు తలలోని రక్తనాళాలు దెబ్బతినడంతో తిరుపతి నారాయణాద్రి హాస్పిటల్ లో చికిత్స పొంది ఆపరేషన్ చేయించుకుని, దక్షిణ కైలాస్ నగర్‌లో స్వగ్రహంలో విశ్రాంతి తీసుకుంటున్న ధనంజయులును పరామర్శించిన మండల పార్టీ అధ్యక్షులు గాలి మురళీ నాయుడు, గుర్నాథం, అశోక్, చందు, మధు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ సీనియర్ నాయకుడి మృతి



**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** మండలం ఎల్ఆర్ పేట గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త సుబ్రహ్మణ్యం (65) అనారోగ్యంతో మరణించారు. వారి మృతదేహానికి నివాళులు అర్పించిన గంగాధర నెల్లూరు నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ థామస్ సోదరుడు నీది, మృతదేహానికి పూలమాలసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయానికి కృషి చేశారని ఇతని సేవలో మరువలేమన్నారు. వీరి వెంట మండల అధ్యక్షులు చంగల్ రాయులు, రాష్ట్ర రైతు కార్యనిర్వాహక కార్యదర్శి మాదిరాజు జనార్ధన్ రాజు, మాజీ ఎంపీటీసీ సభ్యులు గోవిందరాజులు, పట్టాభి రాజు, మనోహర్, చెల్లయ్య, బొబ్బిలి, రాజా, వేనయ్య, గుణ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కార్యాలయం అమర జీవి శ్రీ శ్యాం ప్రసాద్ ముఖర్జీ 71 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కిసాన్ మోర్చా మార్కెట్ యార్డ్ కో కన్వీనర్ నడింపల్లి యువరాజు మాట్లాడుతూ శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారు మన దేశానికి చేసిన పనులు వివరించారు వారి త్యాగాలను స్మరించుకున్నారు,ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు రామిశెట్టి రాజ శేఖర్, కుమార్ రాజు, మధు, నడింపల్లి రోహిత్, జోగి హరీష్ , పవన్ కుమార్, యోగేష్ తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** శ్యాం ప్రసాద్ ముఖర్జీ 71వ వర్ధంతి వేడుకలను బిజెపి నాయకులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని తెల్ల గుండ్లపల్లి గ్రామంలో ఎస్సీ మోక్ష జిల్లా ప్రధాన కార్యదర్శి పాముల శేషాద్రి కుమార్ ఆధ్వర్యంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ చేసిన సేవలను కొనియాడారు.కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి, నాయకులు వెంకటయ్య, చిన్నబ్బా, నాగార్జున, కిట్టు, సుధాకర్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.



శ్యాం ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న బిజెపి నాయకులు

# ఘనంగా డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సెక్రటరీ, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ నేతృత్వంలో శ్రీకాళహస్తి నియోజకవర్గం నందు వాడవాడలా దేశ సమగ్రత కోసం బలిదానం కాబడిన డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ఆయన ఘనంగా నివాళులర్పించారు. పట్టణంలో భాజపా పట్టణ అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, తొట్టంబేడు మండలంలో అధ్యక్షులు వేడం కృష్ణయ్య, రేణిగుంట మండలంలో అధ్యక్షురాలు జీపాలెం తేజోవతి, శ్రీకాళహస్తి మండలంలో కునాటి నాగరాజు, ఏర్పేడు మండలంలో బాలాజీ నేతృత్వంలో డాక్టరు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. చిత్ర పటానికి పూలమాలలు వేసి, పూలు చల్లుతూ ఘనంగా బీజేపీ నేతలు, కార్యకర్తలు నడుమ డాక్టరు శ్యాంప్రసాద్ ముఖర్జీ హమర్ రహే, బీజేపీ జిందాబాద్, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ ఘనంగా ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్ మాట్లాడుతూ ముఖర్జీ కలకత్తాలో 1901 జులై 6న బెంగాలీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన డాక్టరు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జాతీయవాది నేతలలో ప్రముఖ్యుడు. 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించి, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడిగా ఉన్న ముఖర్జీ హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడు. ముఖర్జీ దేశంలో అనేక హిందూ మహాసభలు నిర్వహించి, దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా ముఖర్జీ స్థానం పొందాడు. ముఖర్జీ మహోన్నత దేశభక్తుడు, జాతీయవాది, విద్యావంతుడు, దేశ సమగ్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుడు శ్యాం ప్రసాద్ ముఖర్జీ. ఇప్పటి భారతీయ జనతా పార్టీకి మూల పురుషులు. ఆయన కన్న కలను ఇప్పటి కేంద్ర నరేంద్రమోదీ ప్రభుత్వం సాకారం చేసిందని, దేశం కోసం జూన్ 23, 1953న కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని వ్యతిరేకిస్తూ అనుమతి లేకుండా కాశ్మీర్ ప్రవేశించేందుకు ప్రయత్నించి అరెస్టు



చేశారు. నిర్బంధంలో ఉన్న సమయంలో అతను అనుమానాస్పద పరిస్థితుల్లో తన ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులని, ఆయన దేశం కోసం చేసిన సేవలను కోలా ఆనంద్ కొనియాడారు. ముఖర్జీ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని ఈ సందర్భంగా కోలా ఆనంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్, జిల్లా సెక్రెటరీ, అసెంబ్లీ కో – కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, వేడం కృష్ణయ్య, జీపాలెం తేజోవతి, కునాటి నాగరాజు, ఈగ బాలాజీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కండ్రిగ ఉమ, ఎస్వీ రమణ, అమ్మపాలెం రమణా రెడ్డి, పగడాల ప్రతాప్, ఉపాధ్యక్షులు లింగాబత్తిన గోపాల్, జీవి అమర్నాధ్, పెద్దపాలెం రవి అచ్చారి, చొక్కాని రవిచంద్ర, ఇమ్మిశెట్టి మోహన్, ప్రధాన కార్యదర్శిలు మద్దు వాసు యాదవ్, పుణ్యం ఢిల్లీకుమార్, కందాటి మునిరాజ, ప్రేమకుమార్ రెడ్డి, వెంకటేష్ రెడ్డి, జాన్ జ్యోతి, యతీంద్రా రెడ్డి, పల్లం చెంగల్రాయులు, వేణు గోపాల్, మునస్వామి రెడ్డి, తండ్లామ్ వెంకటముని రెడ్డి, టీడీపి నాయకులు లోకేష్, పల్లం ఢిల్లీ రెడ్డి, మాధవరం పద్మనాభం రెడ్డి, అప్పిరెడ్డి శివారెడ్డి, మాధవరం హరికృష్ణ, సురా బిందు కుమార్, కార్తిక్ రెడ్డి, లోకేష్, శివా, బాల గురవయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** జన సంఘం పార్టీ వ్యవస్థాపకంలో ముఖ్యనేత శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతిని పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండల కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. చిత్తూరు జిల్లా పలమనేరు నియోజకవర్గం పెద్దపంజాణి మండలం బూత్ నెంబర్ 30లో భారతీయ జనతా పార్టీ పెద్దపంజాణి మండల ప్రధాన కార్యదర్శి వెంకటరమణ ఆధ్వర్యంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ ఫోటోకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డాక్టర్ నక్క రామచంద్రయ్య, మండల స్వచ్ఛభారత్ అధ్యక్షులు బాలసుబ్రమణ్యం, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకట్రాంరెడ్డి, సుబ్రమణ్య యాదవ్, బెరబెల్లి రామన్న, బెరవల్లి మహేష్ దిన్నిపల్లి వెంకటరమణ,బెరపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను కలిసిన డా.సుధారాణి



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులను ఆదివారం ఎన్జీవో కాలనీలో మర్యాదపూర్వకంగా సాయి సుధా మల్టీస్పెషలిటీ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ రాళ్లపల్లి సుధారాణి, చెంగమనాయుడు కలిశారు. అనంతరం డాక్టర్ సుధారాణి ఎమ్మెల్యేను సన్మానించి, పుష్పగుచ్ఛం, శ్రీవారి చిత్ర పటం అందజేసి శుభాకాంక్షలు తెలియజేసారు.

## గుడిపాలలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి

**గుడిపాల, మేజర్‌న్యూస్:** స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల నందు శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కొల్లా చిట్టిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ వాద, భావాలతో జాతీయ సమైక్యత కోసం నిరంతరం పోరాటం చేసిన రాజకీయ ఉద్యమ వీరుడు భరతమాత ముద్దుబిడ్డ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి 71వ వర్ధంతి నిర్వహించారు. అనంతరం ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి బిజెపి రాష్ట్ర నాయకులు చిట్టిబాబు కొల్లా, వారి బృందం నివాళులు అర్పించడం జరిగింది. భారతీయ జనతా పార్టీ పథకాన్ని ఎగురవేసి వందన సమర్పణం చేశారు. ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ పోటీలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించడం జరిగింది. పోటీలో పాల్గొ న్న 25 మంది విద్యార్థుల్లో ప్రథమ ఉమాశంకర్, ద్వితీయ జయమణి సాయి, తృతీయ భార్గవ్ విజేతలతో పాటు కన్సోలేషన్ బహుమతి దీపికకు కూడా ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు చిట్టిబాబు కొల్లా, మాజీ మండల అధ్యక్షులు సోమనాథ్ గౌడ్ ఇతర నాయకులు సాయి ప్రతాప్ సుభాష్ గోపి ఎల్లుమలై శ్రీధర్ నాటాం పెరుమాళ్, సెల్వ కుమార్, ఆనంద్, కుప్పుస్వామి, నందకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతి ఇస్తున్న బిజెపి నాయకులు

## క్లస్టర్ ఇంచార్జ్‌కి సన్మానం

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** మండలంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థికి సార్వత్రిక ఎన్నికల్లో మెజార్టీ లభించడం పట్ల క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళిని తెలుగు తమ్ముళ్లు సన్మానించారు. ఆదివారం మాజీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు తులసీరామ్ యాదవ్, నాయకులు కృష్ణమూర్తి, రాజయ్య, చంద్రయ్యులు మోహన్ మురళిని కలిసి సన్మానించారు.



# గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

- మరో వ్యక్తి కోసం పోలీసులు గాలింపు
- 1120 గ్రాముల గంజాయితో పాటు ద్విచక్ర వాహనం స్వాధీనం

**తిరుపతి క్రైమ్ మేజర్‌న్యూస్ :** గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఈస్ట్ పోలీసులు అరెస్టు చేశారు. మరో వ్యక్తి కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం వెస్ట్ పోలీసుల వాహనాల తనిఖీల నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం ఎదుట ద్విచక్ర వాహనాలను తనిఖీ చేస్తుండగా ద్విచక్ర వాహనంలో వస్తున్న ఆ ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నారు. వారి దగ్గర నుంచి 1120 గ్రాముల గంజాయితోపాటు ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.చిత్తూరు జిల్లా పుంగనూరు మండలం కు చెందిన బుక్కే చంద్రశేఖర్ నాయక్.అన్నమయ్య జిల్లా మదనపల్లె బసినికొండకు చెందిన పఠాన్ జై బున్నిసా లు గా పోలీసుల గుర్తించారు.గంజాయి చేరవేస్తున్న మరొక వ్యక్తి కోసం పోలీసులు దర్యాప్తు చేపట్టారు.అరెస్టు చేసిన ఇరువురిని రిమాండ్ కు తరలించినట్లు వెస్ట్ సీఐ జయ నాయక్ వెల్లడించారు.

## హెూం మంత్రి అనితకు రెడ్డప్ప ఘన సన్మానం



**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** తిరుమల శ్రీవారి దర్శనార్థం రాష్ట్ర హెూమంత్రి అనిత తిరుపతికి విచ్చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆదివారం సమతా సైనిక్ దళ్ గౌరవ అధ్యక్షులు రెడ్డప్ప ఆధ్వర్యంలో టిడిపి నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఆమెను రెడ్డప్ప ఎస్ఆర్ పురం సీనియర్ జిల్లా టిడిపి నేత తిరుమల, నేతలు కార్యకర్తలు మహిళా నేతలు పెద్ద సంఖ్యల పాల్గొని మంత్రిని శాలువా పుష్పగుచ్ఛాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.

## పది కుటుంబాలకు నిత్యావసరాలు, ఆర్థిక సాయం



**వాకాడు, మేజర్ న్యూస్:** మండలంలోని బాలిరెడ్డిపాళెం గ్రామంలో శ్రీ పట్టాభిరామా లయం కేంద్రంగా నడపబడు తున్న శ్రీ సీతారామధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడి, అనారోగ్యాలతో ఇబ్బందులు పడుతున్న పది కుటుంబాలకు రామిరెడ్డి వెంకటరామిరెడ్డి హైమావతమ్మ దంపతులు వారి కుమారుడు మధుకిరణ్ రెడ్డిల ఆర్థిక సౌజన్యంతో 55 వేల రూపాయల విలువ చేసే ఫలసరుకులు అందజేశారు. సంస్థ ప్రతినిధి దీవి అనంతబాబు అందజేశారు.

## దేవాదాయ భూముల ఆక్రమణపై స్పందించిన అధికారులు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** పట్టణంలోని గోసలకురప్పల్లి లో గల కాశీవిశ్వేశ్వర స్వామి మాన్యం భూములు ఆక్రమణ గురైన సంగతులు తెలిసినదే ఐతే ఆదివారం దేవాదాయ శాఖ గ్రూపు ఆఫ్ టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కమలాకర్ రావు సందర్శించి ఆక్రమణ స్థలాన్ని మట్టితోలిన స్వాధీన పరుచుకున్నారు. అక్కడ తోలిన మట్టిని దేవాస్థానం ఖాళీ ప్రదేశంలో తోలడం జరిగింది. పట్టణంలో కాశీవిశ్వేశ్వర స్వామి మాన్యం చౌడేపల్లి పట్టణమంతా వెలసి ఉన్నాయని, బస్టాండ్‌లో గల దేవాదాయ భూములపై ఉన్నతాధికారుల దృష్టికి గతంలో మేజర్‌న్యూస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారని, చౌడేపల్లిలో దేవాదాయ భూముల ఆక్రమణ వాస్తవమే దేవాదాయ మాన్యంలో కట్టిన అక్రమ కట్టడాలకు త్వరలో నోటీషులు జారీచేస్తామని ఆలయ ఇన్‌స్పెక్టర్ తెలిజేశారు.

## పిచ్చాటూరులో ఘనంగా గంగ జాతర



**పుత్తూరు, (పిచ్చాటూరు) మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన పిచ్చాటూరులో ఆది వారం సాయంత్రం గంగ జాతర చాటిం పు చేశారు. ఈ సందర్భంగా సాయం త్రం 6 గంటలకు మహిళలు గ్రామ దేవత గంగమ్మ ఆలయానికి చేరుకొని పొంగళ్ళు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పిం చారు. ఆలయ పూజారి సాంప్రదాయ బద్దంగా ప్రత్యేక అభిషేక పూజలు చేశారు. అర్ధరాత్రి 12 గంట లు సమయం లో గ్రామ పొలిమేరల్లో చాటింపు చేశారు. గ్రామ సర్పంచ్ కేజీ రోస్ రెడ్డి మాట్లాడుతూ జాతరలో భాగంగా సోమ, మంగళ, బుధ వారాల్లో గెరిగ ఉత్సవం, బుధవారం సాయంత్రం గంగమ్మ తల్లి ఊరేగింపు, గురువారం సాయంత్రం నిమజ్జనం తో జాతర పరిసమాప్తి అవుతుందని ఆయన వివరించారు. ఏర్పాట్లను గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దలు పర్యవేక్షించారు.



# ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే పీఎస్ హెూటల్ మూసేయాలి

- యాజమాన్యంపై కేసు నమోదు చేయాలి
- రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిల పక్ష నేతల డిమాండ్



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడే పీఎస్ 4 హెూటల్‌ను మూసివేయాలని, ఆ హెూటల్ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని అఖిల పక్ష నేతలు డిమాండ్ చేశారు. విషపూరిత, నాణ్యతలేని ఆహారాన్ని అందించే దగా చేసే పీఎస్ 4 హెూటల్ పనితీరును వ్యతిరేకిస్తూ సీపీఎం కార్యాలయంలో ఆదివారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సీపీఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ఆర్పిఐ రాష్ట్ర అధ్యక్షుడు పి.అంజయ్య, టీటీడీ బోర్డు మాజీ సభ్యుడు ఓవీ.రమణ, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శివకుమార్, స్థానిక హక్కుల పోరాట కమిటీ నేత డీఎంసీ. భాస్కర్, సీపీఎం నేతలు ఎం.మాధవ్, వేణుగోపాల్ పాల్గొని ప్రసంగించారు. పీఎస్4 హెూటల్ కి వచ్చిన కస్టమర్లు తింటున్న ప్లేటులో జెర్రి ఉండటాన్ని అడిగినందుకు కస్టమర్లపై హెూటల్ సిబ్బంది దాడి చేయడం సిగ్గుచేటన్నారు. కుళ్లిన కూరగాయలతో, కాలం చెల్లిన ఆహారపదార్థాలతో ఆహారాన్ని తయారు చేసి హెూటల్కు వచ్చే కస్టమర్లకు, భక్తులకు పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. తిరుపతిలో ఎక్కువ భాగం హెూటళ్లలో వంటకు వాడే మంచినీరు కూడా శుభ్రంగా లేదని తెలిపారు. ఫుడ్ ఇన్స్పెక్టర్లు, హెల్త్ అధికారులు అన్ని హెూటళ్లలో వెంటనే తనిఖీలు నిర్వహించి నాణ్యత ప్రమాణాలు పాటించే పద్దతుల్లో తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పీఎస్ హెూటల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకునేంత వరకు వివిధ రూపాలలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని రౌండ్ టేబుల్ తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు ఎస్.చంద్ర, పి.బుజ్జి, నరేంద్ర, మల్లిఖార్జునరావు, మునిరాజా, రవి, పార్ధసారథిరెడ్డి, శ్రీరాములు, శివ, మోహన్ రావు పాల్గొన్నారు.

# కలుషిత నీరు తాగి 8 మందికి విద్యార్థులకు అస్వస్థత

**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్:** గూడూరు పురపాలక పరిధిలోని చెన్నూరులో ఉన్న గిరిజన గురుకుల పాఠశాలలో తాగు నీరు కలుషితమై 8 మంది విద్యార్థులు అస్వస్థకు గురైన సంఘటన చోటు చేసుకుంది. వీరంతా శనివారం భోజన సమయంలో తాగు నీట కోసం వెళ్లగా పాఠశాలలో ఉన్న ఆర్వో మినరల్ వాటర్ పనిచేయక పోవడంతో, పక్కనే నీటి సరఫరా చేసే పైపు లైన్ లో నీటిని తాగడంతో అస్వస్థతకు గురైనారు. అనంతరం ప్రిన్సిపాల్, వార్డెన్‌లు గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సూచనల మేరకు ఆరుగురిని నెల్లూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అనంతరం ఇద్దరు విద్యార్థులకు పాఠశాలలో స్థానిక పి.హెచ్.సి ఆధ్వర్యంలో చికిత్స పొందుతున్నారు. వీరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని పాఠశాల ప్రిన్సిపాల్ మధుసూధన్ బాబు, వార్డెన్ కోటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక టీడీపీ నాయకులు ఎల్లసిరి శ్రీనివాసులు రెడ్డి, శ్రీకి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి, శివ కుమార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించి, జరిగిన సంఘటనపై అరా తీశారు. ఎటువంటి సంఘటనలు పునరావతం కాకుండా ఉండేలా చూడాలని వార్డెన్, ప్రిన్సిపాల్‌కు సూచించారు.



## తిరుపతిలో నారాయణపురం అమ్మవారి చీరలు వేలం

**తిరుపతి కల్చరల్, మేజర్ న్యూస్:** తిరుపతిలో నారాయణపురం గంగమ్మ అమ్మవారి ముగిసిన తర్వాత అమ్మవారికి కానుకల రూపంలో వచ్చిన చీరలు పట్టుచీరలు ఆలయ ధర్మకర్త మందపల్లి బాబు చీరలను వేలము వేశారు కాలనీవాసులకి అందించారు.



## తిరుమల మొదటి ఘాట్ రోడ్ ప్రమాదం

**తిరుమల, మేజర్ న్యూస్:** మొదటి ఘాట్ రోడ్‌లో టెంపో ప్రమాదం జరిగింది. బ్రేక్ ఫెయిల్ కావడంతో టెంపో ట్రావెల్ ముందు వెళ్తున్న కారును ఢీ కొని పక్కనే ఉన్న రైయిలింగ్‌ను ఢీకొంది. దీంతో పలువురి భక్తులకు చిన్నపాటి గాయాలు అయ్యాయి.



## రాష్ట్ర ప్రథమ కౌన్సిల్ సమావేశం



**తిరుపతి మేజర్‌న్యూస్:** అఖిల గాండ్ల తెలికుల ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రథమ కౌన్సిల్ సమావేశం నిర్వహించునున్న నేప ధ్యంలో ఆ సంఘం సన్నాహక కార్యక్రమం ఆదివారం సంఘ సభ్యులు, నాయకులతో తిరుపతి సత్యనారాయణ పురంలోని వి.హెచ్.కే ఫంక్షన్ హాలులో ఘణంగా నిర్వహించారు. ఈ సమావేశంలో తిరుపతి పరిసర చిత్తూరు, నెల్లూరు జిల్లాల సంఘ నాయకులు, మాజీ శాశన సభ్యులు బగ్గిడి గోపాల్, సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, గాండ్లకుల పెద్దలు నాగేశం, పేరూరు పద్మాకర్, వేలూరు జగన్నాధం పాల్గొన్నారు. సంఘ రాష్ట్ర అధ్యక్షుడు వాకాటి హరికృష్ణ మాట్లాడుతూ సంఘం పోరాడుతుంది అని సంఘం యొక్క సమైక్యతకి అందరూ కృషి చేయాలని వివరించారు ఉద్యోగుల ఐక్యత కలిగి సమైక్యమై కులాభివృద్ధికి పాటుపడాలని కోరారు. రాష్ట్ర ప్రథమ కౌన్సిల్ సమావేశం కనీసం 30రోజుల వ్యవధి తీసుకొని రాష్ట్ర ప్రథమ కౌన్సిలర్ సమావేశం నిర్వహించాలని రామిశెట్టి చంద్రశేఖర్ మల్లికార్జున దుడ్డు గోపి కృష్ణ ఆర్కార్డు హేమాద్రి ఆర్కాడు మురళి చెప్పారు. సిపిఐ మురళి మాట్లాడుతూ సంఘ సమావేశం నిర్వహించుకోవడానికి గంధమనేని శివయ్య కళాక్షేత్రం ను ఇవ్వడానికి ప్రయత్నిస్తానని చెప్పారు. అన్నీ రకాలుగా గాండ్ల కుల ప్రజలకై వారి సేవలకి నేను ఎప్పుడు సిద్దమని చెప్పారు. కమ్యూనిటీ హాలు కోసం మనమందరం కలసి పని చేద్దామని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సమావేశానికి అగు ఖర్చు నిమిత్తము గిరి శ్రీనివాస్ బాలకృష్ణారెడ్డి విరాళాలు ప్రకటించారు. ఈ కార్యక్రమం విజయవంతం అవ్వాలని సభ్యులందరూ కూడా వారి మాటలలో తెలిపారు. తాలుకా, మండల స్థాయిల్లో సంఘాన్ని పటిష్టం చేసుకోవాలని వక్తలు చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఆద్యంతము నడిపించిన ఆర్కాడ్ మురళి ఏజీటీయూపిఎస్ తరపున ధన్యవాదాలు తెలపడం అయినది. ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్ మరియు స్థానికంగా ఉన్న సభ్యులు రమేష్ (మెడికల్) బాలకృష్ణారెడ్డి (మెడికల్) బిఎస్ఎన్ఎల్ మురళీ బాలసుబ్రహ్మణ్యం (మెడికల్) చంద్రశేఖర్(రిటైర్డు విద్యుత్) గవ్వల ప్రసాద్ (రూరల్‌వాటర్) ,డా.రామ్మోహన్ హరికృష్ణ(కోపరేటివ్), శేఖర్ (తితిదే), బద్రిజయకుమార్, ఓంకార్ ,(రైల్వే), వెంకటసుబ్బయ్య(మెడికల్) సుధాకర్(రిటైర్డ్ ఎస్సై) ,రెడ్డప్ప సెట్టి , ప్రసాదు( టీచర్) కృష్ణవేణి(నర్సు) రామచంద్రయ్య( టెక్నికల్), జయచంద్ర ,బాలాజి(టీచర్) బాలసుబ్రహ్మణ్యం (విద్యుత్) తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యటించనున్న ముఖ్యమంత్రి

**జిల్లా కలెక్టర్ సగిలి షణ్మోహన్**



**చిత్తూరు కలెక్టరేట్ / శాంతిపురం, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 25, 26వ తేదీలలో చిత్తూరుజిల్లా కుప్పంలో పర్యటించనున్నారని జిల్లా కలెక్టర్ ఎస్.షణ్మోహన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో భాగంగా ఈ నెల 25న మంగళవారం మధ్యాహ్నం 12.30 గం.లకు కుప్పం పి ఈ ఎస్ మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ చేరుకుంటారన్నారు. అనంతరం మ. 12.55 గం.లకు శాంతిపురం మండలంలోని జల్లిగానిపల్లి, మ.1.35 గం.లకు చిన్నారిదొడ్డి వద్ద ఉన్న హెచ్ ఎన్ ఎస్ ఎస్ కాలువను పరిశీలించి ఆర్అండ్‌బి అతిది గృహం చేరుకుని, మధ్యాహ్నం 3 గంటలకు కుప్పం లోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద బహిరంగ సభలో పాల్గొని ఆర్ అండ్ బి అతిథి గృహమునకు చేరుకొని,సా.4.40 గం.లకు పార్టీ నేతలతో సమావేశమవుతారని, రాత్రి బస చేస్తారని పర్యటనలో 2 రెండవ రోజైన 26న బుధవారం కుప్పం ఆర్ అండ్ బి అతిది గృహము నందు ఉ.10.30 గం.లకు ప్రజల నుండి వినతుల స్వీకరణ కార్యక్రమంలో పాల్గొని అనంతరం మ.12 గం.లకు కుప్పం పి ఈ ఎస్ మెడికల్ కళాశాల సమీపంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు కుప్పం నియోజకవర్గ అధికారులతో సమీక్షా సమావేశంలో పాల్గొంటారన్నారు. అనంతరం మ.2.40 గం.లకు పిఈఎస్ మెడికల్ కాలేజీ ఆడిటోరియం నందు పార్టీ శ్రేణులతో సమావేశంలో పాల్గొని సా.4.10 గం.లకు పిఈఎస్ మెడికల్ కళాశాల నందు ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ నుండి బెంగళూరు బయలుదేరి వెళతారని కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

# సూర్యచంద్ర ప్రభలపై ప్రసన్న వెంకన్న సిద్విలాసం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:**

అప్పలాయగుంట శ్రీప్రసన్న వేంకటేశ్వం స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏడో రోజైన ఆదివారం ఉదయం రాత్రి సూర్య, చంద్రప్రభ వాహనాలపై కొలువై శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి గోవర్ధనదారుడై ఆలయ మాడవీధుల విహరిస్తూ భక్తులను అనుగ్రహించారు. ఇందులో భాగంగా ఉదయం చంద్రప్రభ వాహనంపై స్వామివారి ఊరేగుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. తిరిగి రాత్రి చంద్రప్రభ వాహనాన్ని అధిరోహించి విహరిస్తూ స్వామివారు భక్తులను కనిగిరి చేశారు. కాగా ఉదయం ఆలయంలో స్వామి అమ్మ





వార్ల ఉత్సవముమూర్తులను వేడుకగా స్నాపన తిరుమలలో నిర్వహించారు. స్వామి వారి వాహన సేవలో భక్త భజన కళాకారులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. ఈ వాహన సేవలో ఆలయ ఏఈఓ రమేష్, సూపరింటెండెంట్ శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, కంకణ భట్టర్ సూర్య కుమార్ ఆచార్యులు, విశేష సంఖ్యల భక్తులు పాల్గొన్నారు.



## నేడు స్వామివారి రథోత్సవం...

ప్రసన్న వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన సోమవారం రథోత్సవం వైభవంగా జరుగనుంది. ఉదయం 9 గంటలకు స్వామివారు రథారోహణం చేస్తారు. ఉదయం 9.25 నుండి 11 గంటల వరకు రథంపై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి 7 నుండి 8 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు విహరించి భక్తులను కటాక్షించనున్నారు.

# హోం మంత్రికి ఘనస్వాగతం



**తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు జి.విజయ్ కుమార్**

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:**

తిరుమల పర్యటన నిమిత్తం శ్రీకాళహస్తి మీదుగా విజయవాడ పోతున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హోమ్ మినిస్టర్ వంగలపూడి అనితకి శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీకాళహస్తి ఏపీ సీడ్స్ బైపాస్ రోడ్‌లో ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు. తెలుగుదేశం పార్టీ నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

# నారా లోకేష్‌కు శుభాకాంక్షలు

**తిరుపతి, మేజర్‌న్యూస్:**

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారాలోకేష్ నివాసం వద్ద ఆదివారం తెలుగు దేశంపార్టీ తిరుపతి పార్లమెంట్ అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర బీసీలు ప్రధాన కార్యదర్శిలు బిజె కృష్ణ యాదవ్, మునుస్వామి యాదవ్, యశ్వంత్ రెడ్డి, ఆనంద యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



# చంద్రగిరి సబ్ డివిజన్ పోలీసులతో ఎస్పీ ఆత్మీయ సమావేశం

**చట్టానికి లోబడి పనిచేసే పోలీసులకు వ్యవస్థలో ఎక్కడైనా సముచిత స్థానం ఉంటుంది**

**పోలీస్ అధికారులను అభినందిస్తూ, ప్రశంసా పత్రాల అందించిన ఎస్పీ**

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:**



చంద్రగిరి నియోజకవర్గం రాష్ట్రస్థాయిలో సమస్యాత్మక ప్రాంతం.. అయినా కూడా ఎక్కడా ఎలాంటి ఘటనలు జరగకుండా కట్టుదిట్టంగా పనిచేశారు. పోలీసులందరికీ అభినందనలు ఆదివారం తిరుపతి తనపల్లి క్రాస్ దగ్గర ఉన్న సి.ఎస్.కన్వెన్షన్ హాల్ నందు చంద్రగిరి సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బందితో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు ఆత్మీయసమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గ అంటేనే రాష్ట్రస్థాయిలో అత్యంత సమస్య ఆత్మక నియోజకవర్గంలో భారత ఎన్నికల సంఘం చేత ప్రకటించబడింది. పోలింగ్ ప్రశాంతంగా జరిగినా కూడా పోలింగ్ అనంతరం చంద్రగిరి నియోజకవర్గంలో పలుచోట్ల హింసాత్మక ఘటనలు జరగడంతో శాంతి భద్రతల పరిరక్షణ పెను సవాలుగా మారింది. అయినా కూడా చంద్రగిరి సబ్ డివిజన్ పోలీసులు ఆత్మస్థైర్యంతో ముందుకు నిలబడి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుని కౌంటింగ్ రోజునగాని, కౌంటింగ్ అనంతరం గానీ ఎలాంటి ఘటనలు జరగకుండా బాగా కష్టపడి పని పనిచేశారన్నారు. పోలీసులు అందరూ ఆత్మవిమర్శ చేసుకుని, స్వీయ క్రమశిక్షణ కలిగి రానున్న రోజులలో చట్టానికి లోబడి పనిచేసి, చంద్రగిరి సబ్ డివిజన్‌పై ఉన్న మరకను పూర్తిగా చెరిపివేయాలి. ఆంధ్రప్రదేశ్ పోలీసులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి. కష్టపడి పని చేసే సిబ్బందికి తప్పనిసరిగా గుర్తింపు అవసరం.. అట్టివారికి ప్రోత్సాహకంగా రివార్డుల నిమిత్తం పేర్లు పంపాలని ఎస్హెచ్ఓలను ఆదేశించారు. పోలీస్ అధికారులు, సిబ్బంది ఒకరిపై ఒకరు హుందాగా, గౌరవంగా మెలిగి, సమన్వయంతో బాధ్యతగా తమ విధులను నిర్వర్తించినప్పుడే సమాజానికి మెరుగైన సేవలను అందించగలమన్నారు. తన దృష్టిలో హోంగార్డు నుండి అధికారులు వరకు అందరూ సమానమే ఎవరు చిత్తశుద్ధితో బాగా పని చేస్తారో వారిని



బాగా గౌరవిస్తానన్నారు. హోంగార్డు నుంచి అధికారుల వరకు కూడా కౌంటింగ్ రోజున మరియు కౌంటింగ్ అనంతరం చంద్రగిరి సబ్ డివిజన్ పరిధిలో ఎలాంటి ఘటనలు జరగకుండా బాగా ఉద్యోగం చేశారని, పేరు పేరునా అందరికీ ఎస్పీ అభినందనలు తెలియజేశారు. జిల్లాలోని పోలీసులకు అందరికీ కూడా గుడ్ సర్వీస్ ఎంట్రీ అనే రివార్డులను ఎస్పీ ఇచ్చినారు.

అలాగే ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. అనంతరం జిల్లా ఎస్పీ అదనపు ఎస్పీలతో కలిసి పోలీస్ సిబ్బందికి స్వయంగా మధ్యాహ్నం భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకటరావు పరిపాలన, శ్రీనివాసరావు సాయుధ దళం, డీఎస్పీలు వెంకటాద్రి ఎస్బి, నంసింగప్ప చంద్రగిరి, రవీంద్రా రెడ్డి ఏఆర్, చంద్రగిరి సబ్ డివిజన్ సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## పార్టీకి వెన్నుదన్నుగా దినకరన్ సేవలు: కోనేటి సుమన్ కుమార్


టిడిపి నాయకుడు మృతదేహానికి నివాళులర్పిస్తున్న సుమన్ కుమార్

**పుత్తూరు, (నాగలాపురం) మేజర్‌న్యూస్:** నాగలాపురం మండలం వెల్లూరు గ్రామంలో ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందిన మాజీ సర్పంచ్ ఏ.దినకరన్ మృత దేహానికి ఎమ్మెల్యే ఆదిమూలం తనయుడు ఉమ్మడి చిత్తూరు జిల్లా జడ్పీ ఫైనాన్స్ కమిటీ మెంబర్ కోనేటి సుమన్ కుమార్ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ టిడిపికి ఆయన చేసిన కృషి ఎన్నదగి నదని గ్రామానికి సర్పంచ్‌గాను, పార్టీకి నియోజకవర్గం నాయకుడుగాను అహర్నిశలు ఆయన చేసిన సేవలు కొనియాడదగినదని సుమన్ కుమార్ అభివర్ణించారు. దినకరన్ మృతి టిడిపి కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపిందని, ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ దేవుని ప్రార్థిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన లేని లోటు పార్టీ కి తీరనదని ఆయన కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆయన భరోస ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ మానవ హక్కుల నూతన కమిటీ



**పలమనేరు మేజర్‌న్యూస్:** జాతీయ మానవ హక్కులు పరిరక్షణ సమితి నిర్మూలన సంస్థ పలమనేరు కార్యాలయంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షులుగా సాంబశివ,అన్నపూర్ణ భూదేవి,శ్యామల, కార్యదర్శిగా మణి, కోశాధికారిగా తిరుమలప్ప, సహాయ కార్యదర్శులుగా దేవా, భూలక్ష్మి,శివ గంగిరెడ్డి, రెడ్డప్ప,గౌరవ అధ్యక్షులుగా హరి గోవిందుతదితరులు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారు జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు డి.వి మునిరత్నంకు కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారులతో అమరనాథ రెడ్డి సమీక్ష



**పలమనేరు మేజర్‌న్యూస్:** పలమనేరు నియోజకవర్గ సమస్యలపై పలు శాఖల అధికారులతో ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఆదివారం సమీక్ష నిర్వహించారు. ము ఖ్యంగా హౌసింగ్ మరియు ఐసీడీఎస్ అధికారులతో ఆయన సమీక్షించారు. నియోజకవర్గంలో ఇప్పటిదాకా మంజూ రైన గృహాలు,వివిధ దశల్లో ఆగిన గృహాల పరిస్థితి తదితర అంశాలను మండలాల వారీగా ఆయన అడిగి తెలుసుకున్నారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మంజూరై బిల్లులు అందని లబ్ధిదారులకు భవిష్యత్ లో పేదలను ఏవిధమైన చర్యలతో ఆదుకోగలమనే అంశంపై వారితో సుధీర్ఘంగా చర్చించారు. ఈ సమీక్షలో హౌసింగ్ పీడీ పద్మనాభం,డిఈ రమేష్ రెడ్డి, పలమనేరు, గంగవరం, బైరెడ్డిపల్లి, పెద్ద పంజాణి, వి.కోట ఏఈ లు వెంకటరాజు,చంద్ర రెడ్డి, స్వామి దాసు, వెంకటేష్ మరియు సిబ్బంది ఉన్నారు.అదేవిధంగా పలమనేరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఆయన దృష్టికొచ్చిన పలు అంగన్వాడీ కేంద్రాల సమస్యలపై సిడిపీవో ఇందిరా ప్రియదర్శినిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్లు గీతమ్మ, సరదా,నజ్మ, సునీత, ద్రాక్షయాని అదేవిధంగా అంగన్వాడీ సంఘ నాయకురాళ్లు జ్యోతి,వెంకటరత్నమ్మ తదితరులున్నారు.

## ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కలిసిన ఏపీ సంచారజాతుల రాష్ట్ర అధ్యక్షులు



**పలమనేరు మేజర్‌న్యూస్ :** ఆదివారం ఏపీ అసెంబ్లీ స్పీకర్ గౌరవనీయులైన శ్రీ అయ్యన్నపాత్రుడు గారిని అసెంబ్లీలోని స్పీకర్ కార్యాలయంలో కలసి సన్మానించి అభినందనలు తెలుపుతున్న ఏపీ సంచార జాతులు మరియు దాసరి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు లాయర్ రవి ఆయనకు శాలువా తప్పి పూల బొకే అందించి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## భాగ్యవతి మృతికి మాజీ ఎమ్మెల్యే సంతాపం



**పలమనేరు మేజర్‌న్యూస్:** రూరల్ మండలంలోని మొరం పంచాయతీకి చెందిన వైయస్సార్సీపి సర్పంచ్ విశ్వనాథరెడ్డి గారి సతీమణి భాగ్యవతి మృతి చెందిన విషయం తెలుసుకొని ఆమె పార్థివ దేహానికి ఆదివారం పూలమాలలు వేసి నివాళు లర్పించిన మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ వారి సతీమణి పావని గౌడ పాల్గొన్నారు.

## గంగమ్మ గుడిని కూల్చిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి



**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం కుందేటి వారి వీధి గిరిజనులు నిర్మిస్తున్న నిర్మాణంలో ఉన్న గంగమ్మ గుడిని కూల్చి వేసిన వ్యాపారస్తుడు వెంకటేష్ శెట్టి అతని బామ్మర్ది మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి చేయాలని కుందేటి వారి వీధి యానాదులు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం 6 వవార్డు కుందేటి వారి వీధి కాలనీలో నివసిస్తున్న గిరిజనలు యానాదులు పాత గంగమ్మ గుడినీ తొలగించి కొత్త ఆలయాన్ని నిర్మాణాన్ని ప్రారంభించి దాదాపు నాలుగు నెలలు అవుతుంది. ఎస్టీ కాలనీకి ఆనుకొని వెంకటేష్ శెట్టి అనే వ్యాపారస్తుడి కి స్థలం ఉంది. ఆ వ్యాపారస్తుడు ఎస్టి యానాదులతో ఆ స్థలం నాది మీది కాదు అని వాళ్లతో గొడవలు దిగుతూ గుడిని కూల్చాడని తెలిపారు వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. అర్ధరాత్రి సమయంలో కొంతమంది రౌడీ మూకలను తీసుకువచ్చి జెసిబితో 60 శాతం నిర్మాణంలో ఉన్న గంగమ్మ ఆలయాన్ని కూల్చి వేసి అడ్డు వచ్చిన వారిని బెదిరించి కులం పేరుతో అసభ్య పదజాలంతో దూషిస్తూ మీ ఇల్లును కూడా కూల్చి వేస్తానని వెంకటేష్ శెట్టి మరియు అతని బామ్మర్ది కొంతమంది రౌడీ మూకలు గిరిజనులను బెదిరించడం జరిగింది. గిరిజనులు వాళ్ళ కాలు మీద పడి ప్రాధేయపడ్డారు. కానీ వాళ్ళు కనికరించలేదు. దాతలు ఇచ్చిన సహకారంతో 60 శాతం గ్రామస్తులను గుడి నిర్మాణము పూర్తవుతుంది అన్న సమయంలో ఇలా చేయడం చాలా బాధాకరమని ఎవరి అండ చూసుకొని గిరిజనుల మీద దాడి చేసిన వెంకటేష్ శెట్టి అతని బామ్మర్ది మీద ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## సమాజాన్ని ప్రతిబింబించే పాత్రల సృష్టితో పేరూరు రచన

**– గ్రామీణ వైవిధ్య కథలు మడకేద్దులు**

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** సమాజాన్ని ప్రతిబింబించే పాత్రల సృష్టితో రచయిత పేరూరు బాలసుబ్రమణ్యం రూపొందించిన మడకెద్దులు కథలతో గ్రామీణ వైవిద్య కథలను ఆవిష్కరించారని రాయలసీమ అధ్యయనాల సంస్థ అధ్యక్షుడు భూమన్ కొనియాడారు. తెలుగు భాషోద్యమ సమితి ఆధ్వర్యంలో కథా రచయిత పేరూరు బాలసుబ్రమణ్యం రచించిన మడకెద్దులు కథల పుస్తకావిష్కరణ సభ ఆదివారం ఎస్వీయూలోని గ్రంథాల సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మడకెద్దులు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మడకెద్దులు కంపుటిలోని కథలు రచయిత. సామాజిక స్పృహతో వాస్తవ సంఘటలను ఆధారంగా రాసినవని, ఎంతో మదనపడితే తప్పా ఇలాంటి కూ రచన సాగదని తెలిపారు. మరో అతిథి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, ప్రముఖ రచయిత మధురాంతకం నరేంద్ర మాట్లాడుతూ మడకెద్దులు లేని కాలంలో ఈ కథలు వస్తున్నాయి. రైతులను పట్టించుకోని సమయంలో రైతు కథలు వచ్చాయన్నారు. వస్తువు కోసం వెతుకులాట కాకుండా తన లోకానుభవాలను, యథార్థ సంఘటలను రచయిత కథల్లో చిత్రించారని, తాను ఏది రాయాలో అదే తన కథల్లో ఆవిష్కరించారన్నారు. మడకెద్దులు పుస్తకాన్ని సమీక్ష చేసిన మరో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత జిల్లేళ్ల బాలాజి మాట్లాడుతూ మడకెద్దులు కథలో తల్లి పడే ప్రసవ వేదన. శిశిర స్వప్నంలో బిడ్డల పట్ల తల్లిదండ్రుల బాధ్యతలను గుర్తు చేశారని తెలిపారు. స్వప్నంలా కాకుండా వాస్తవాలను వెలుగులోకి తెచ్చి కోడిగుడ్డు పోరుటు కథలో ఇద్దరు వ్యక్తుల మధ్య పోటీతత్వం గురించి బాల్యదశలో తన స్వీయానుభవాల్ని కళాత్మకంగా చెప్పారన్నారు. గాలెమ్మ వంటి కథలు సామాజిక సంఘర్షణలకు దర్పణం పడుతుందన్నారు. తెలుగు భాషోద్యమ సమితి గౌరవాద్యక్షురాలు గంగవరం శ్రీదేవి మాట్లాడుతూ నాగలి ప్రాధాన్యతను గుర్తించి, రైతులు స్థితిగతులను మడకెద్దులు పేరుతో పేరరు కథా కంపుటిగా తేవడం రైతు బిడ్డగా అభినందనీయమన్నారు. తెలుగు భాషోద్యమ సమితి వ్యవస్థాపకుడు సాకం నాగరాజు మాట్లాడుతూ పేరూరు బాల సుబ్రమణ్యం జీవితమే ఒక పోరాట కథ అంటూ బాల్యదశ నుంచి నేటిఇ వరకు ఎన్నో ఒడిదుడుకులను తట్టుకొని మంచి కథా రచయితగా పేరు పొందడం ప్రశంసనీయమన్నారు. తిరుపతి జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి మన్నవ గంగాధర ప్రసాద్ మాట్లాడుతూ రచయిత పేరూరు వ్యక్తిత్వమే తన కథల సారమని కొనియాడారు. రచయితలు విశ్వనాథరెడ్డి, వాకా ప్రసాద్ తోట వెంకటేశ్వర్లు. మాట్లా డుతూ నిరంతరం పుస్తకాలతో సావాసం చేస్తూ సాటి మనుషుల మధ్య జరిగిన సంఘటనలను కథా వస్తువులుగా అందరికీ అర్థమయ్యే రీతిలో రాయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షుడు యువశ్రీ మురళి, తెలుగు భాషోద్యమ సమితి సభ్యులు టెంకాలయ దామోదరం, దామోదర గుప్త, పాక్కళ్ల సుభద్ర, శౌధర్రాజు, నాదెండ్ల శ్రీమన్నారాయణ. తెలుగు ఆచార్యులు పీసీ.వెంకటేశ్వర్లు, యువశ్రీ, సుహాసిని, కాంతారావు, కొత్వాలు అమరేంద్ర, షణ్ముగం, గొడుగుచింత గోవిందయ్య, జయపాల్, జయరాంప్రసాద్, కేశవులు, రాజు, హరి పాల్గొన్నారు.



## డాక్టర్ రాంప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూజలు

**పలమనేరు మేజర్‌న్యూస్:** స్థానిక బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఉదయం డాక్టర్ రాంప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన సందర్భంగా వారి చిత్రపటానికి బిజెపి పట్టణ అధ్యక్షులు అబ్బూరి తాతయ్య ఆధ్వర్యంలో పూలమాలలు వేసి పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆయన దేశం కోసం చేపట్టిన సేవలను కొనియాడారు.అనంతరం పట్టణంలోని గాంధీనగర్ లో ఉన్న రుద్రభూమి నందు 15 చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో అబ్బూరి తాతయ్య, రమాదేవి,ఆంజనేయులు, రాజా నాయుడు,రెడ్డప్ప నాయుడు, బసవలింగప్ప, రామక్క, గీతమ్మ, తదితరులు పాల్గొన్నారు.




గ్రామ పొంగళ్ళు కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు

## తిమ్మసముద్రం గ్రామ పొంగల్లు కార్యక్రమం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** తిమ్మసముద్రం గ్రామంలో నిర్వహించిన గ్రామ పొంగల్లు కార్యక్రమంలో సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంతో యస్సి వి దిలీప్ నాయుడు పాల్గొన్నారు. సత్యవేడు నియోజకవర్గం, కే.వీ.బీ పురం మండలం, తిమ్మసముద్రం గ్రామంలో నేడు శ్రీశ్రీశ్రీ మాతమ్మ తల్లికి గ్రామ పొంగళ్ళు కార్యక్రమం నిర్వహించారు. పొంగల్లు కార్యక్రమానికి సత్య వేడు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆదిమూలం శ్రీకాళహస్తి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు యస్సి వి నాయుడు తనయులు, టీడీపీ యువ నాయకులు యస్సి వి దిలీప్ నాయుడులు ముఖ్య అతిదులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారిని టీడీపీ నాయకులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు కలిసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు రామాంజుల నాయుడు, ధనంజయ నాయుడు, సురేష్ నాయుడు, రాజా నాయుడు ,మునస్వామి యాదవ్, ఓల్లూరు సర్పంచ్ సురేష్ నాయుడు, వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.